పూర్వం విజయనగరమందు శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప హరిహర దేవమహారాయలుగారు రత్నసింహాసనారూఢులయి పృథ్వీసామ్రాజ్యము చేయుచుండగాను. సండావారనే గ్రామనామధేయం గలిగిన జాతిలో కాపువాడు పాపయ్య తనపేరిట పాతేటికి తూర్పుగా వసతిగావున్నందున అచ్చట గ్రామం నిర్మించెగనుక సండిపాపాల అనే గ్రామనామధేయం ప్రసిద్ధిపొందినది. అని గ్రామస్తులు చెప్పుతున్నారు.

తరువాత కృష్ణరాయలవారి అచ్యుతరాయలవారి యేలుబడిలోనున్ను యీ గ్రామం కోవిలకుంట్ల తాలూకాలో మిళితమై రాయలవారికే చెల్లుతూవుండెను.

సదాశివదేవమహారాయలవారి ప్రభుత్వంలోనున్ను కోవిలకుంట్ల తాలూకా నంద్యాలరాజులకు సాయంతరానకు పాలించివున్నందున యీగ్రామములు సహాగా చెల్లుతూవుండెను.

తదనంతరమందు పెనుగొండ పట్టణమందు శ్రీరంగరాయదేవమహారాయలువారు రాజ్యం చేయుచుండగాను వాండెశిద్ధి

రామప్పనాయనింగారికి కోయిలకుంట్ల తాలూకు నాయంకరంనుగా యీగ్రామం సర్వాగా నడుస్తూ వుండెను. యీ వాండె వారు యీ గ్రామాలు అనుభవిస్తూ వుండగా గోలకొండ తురుష్కులు దండు లేవచ్చి వాండెవార్ని వుద్వాసన చేసి యీ తాలూకా నున్నయిది గాక కడపవగైరా శీమ సర్వాగా జప్తి చేసుకొనిరి. గనుక యీ తురకరాజ్యంలలో ఆలంగీరు బాదషా వారు దౌలతు చేస్తూ వుండగా వారి తరుపున బశీద్ హుకురు యీ పెంతం వ్యాపారం చేస్తూ వుండెను. వీరి దొరతనంలో అల్లమరాజు పాన్నరమరాజు గారికి యీ తాలూకాపద్దాలు గ్రామాలలోను దేశాయి మాన్యంమును కరరు చేసినారు. గనుక జారీగా నడుస్తున్నది.

యీవల కొన్ని సంవత్సరాలు గద్వాల పెదసోమభూపాలుని గారు యీ తాలూకానుంచి యింకా కొన్ని గ్రామములు దొరతనం చేశినారని ప్రశిద్ధిగా గ్రామస్థులు పాడుకొంటున్నారు.

79 తరువాత మరి కొన్ని సంవత్సరాలకు కడపసుబా దారిమయానా అబ్దుల్ నబీ ఖానుని వారికి ఆయెను. అటు తరువాత యీ కోవిలకుంటు తాలూకా అబ్దుల్ ఖుదుసు ఖానునకు వారికి జవాగీరు ఆయెను. గనుక వారి తట్లనుంచి అబ్బూ ఖాన్ సరోదారి అనే వాడు వ్యావహారం చేస్తూ వుండెను. తరువాత యీ అబ్దుల్ ఖుదుసు ఖానుని కొమారుడు రొషన మియ్యాన్ వారున్ను అనుభవిస్తూ వుండిరి. యీ బాప్పు నవ్వాబ్గా కడపసుబా చేస్తూ వుండిన అబ్దుల్ హలీముఖాన్ సాహెబుల వారు

రాఘసమియ్యాకి వారికి కొలవిలకుంటు తాలూకా విడుదల చేసి తమ చెల్లెలు అయిన పాపా బీబీకి జహగీరు యిచ్చినందున యీయమ్మ ముర్షీదు మియ్యా సాహేబులవారున్ను యీ తాలూకా అనుభవిస్తూ వుండిరి జయ సంవత్సరములో బిసాల జంగు దండుతో వచ్చి కందనూలు సరిహద్దు వల్లంపాటి దగ్గర మూడు దినములు ముకాం చేసి అక్కడనుంచి యీ సీమంతం గ్రామాలు లుటాయించేందుకు వచ్చి యీ సంగడి పాపాల గ్రామములున్ను రేవణూరు సవరం గాని దోచుకొని యిండ్లు వాకిండ్లు విచ్చి ఆని వెరాం చేసి కొన్ని యిండ్లను అగ్నిహోత్రం చేత దగ్ధం చేసి పోయిరి గనుక ప్రజాదు లాయెను. అటు తరువాత పాపా బీబీ సాహేబులవారు దేశాయి గోపాలయ్యను పిలిపించి అతని మార్ఫత్తు క్రిష్ణ
30 కొరాయ యిచ్చి రయితులను పిలిపించి గ్రామాలు బస్తీ చేసుకొని అనుభవిస్తూ వుండిరి.

వికారి సంవత్సరం చైత్ర మాసమందు శ్రీరంగపట్నము నుంచి బహాదరు వారు అనేకము గైన్యము తీసుకొని వచ్చి కడప మొదలయిన సీమ యావత్తు జప్తు చేసుకొనిరి గనుక యీ కొలవిలకుంట తాలూకా పాపా బీబీకి నడవకుండా బహాదరు వారి స్వాధీనం ఆయెను. బహాదరు దొరతనం అమ్మి పట్టిన యీ గ్రామంకో [illegible] కి మిరాతత్తై వుండెను. యీ బహాదూరు వారున్ను వీరి కొమారుడు టిప్పు సుల్తానున్ను సౌమ్య నామ సంవత్సరం వరకు(ప) ప్రభుత్వం చేస్తూ వుండిరి.

తరువాత సాధారణనామసంవత్సరమందు. గోలకొండ నుంచి మొగలాయి యిలాకాదారు అసదల్లీఖాను ప్రథమజప రక్ ములుబహాదూరు వారు సైన్యముతో వచ్చి అప్పుడు తాలూకావే ములపాడు అనే గ్రామానకు పరమటు సున్న. శింగవరానకు తూర్పు బహాదరు యిలాకా కుదుబుద్దీఖానుని లోలదాయి చేసి జయించి అతని దనుంచి కడపను సాగి పోయెను. తరువాత దేశం మొగలాయి వారి శిద్ధార్థినామ సంవత్సరం వరకు దొరతనం చేసినారు.

81 రక్తాక్షి సంవత్సరములో చెన్నపట్నము నుంచి కుంపిణీవారి ఫౌజు వచ్చి మొగలాయి వారిని ప్రదాసన చేసి తమ స్వాధీనముగా కడప వగయిరా దేశం చేసుకొనిరిగనుక శాలివాహనశకం 1233 అనునే ప్రజోత్పత్తి నామసంవత్సరం వరకు యీగ్రామం కోవిలకుంట్ల తాలూకాలో మిళితమై కడపను బాలోకి కుంపిణీవారికే చెల్లుతూ వున్నది.

యీగ్రామ మాన్యపు దేవాలయములు

౧ అనాదియైన చన్నకేశవస్వామి దేవాలయము శిథిలమయి వుండగా గ్రామకరణాలు జీర్ణోద్ధారము చేసినారు. యిందుకు మాన్యం పూర్వం ఖ౧॥౦ వుండగా మయానా దొరతనంలో సర్కారు దాఖలు అయినది. ఖ౧౬॥ గాంత హోవి దేవుకి సంబసు జీవునిమ ఉ.ఖ౦13 జారీ గానడుస్తున్నది.

౧ శ్రీ సోమేశ్వర దేవాలయం పూర్వం యీగ్రామ మంచాలిమే కాపులు కట్టించినది. యిందుకు మాన్యం పూర్వం ఖ౧౬॥ మయానా

రుసరకారు దాఖలు చేసుకొన్నది. ఖం౧౦ గాక వారి దేవునికి తంబళ్ల చెందప్ప మాం ఖ ౧౧ జారీగా నడుస్తున్నది.

82 ౧ మయాజా వారి(ప్ర)భుత్వంలోని మశీదు నిర్మించి గులాం మహమ్మదు మశీదు మాన్యం ఖ ౧ ౩౦ ఇచ్చినారు. నడుస్తున్నది.

ఈ గ్రామ మాన్యం పండే ధాన్యములు వివరము.

౧ జొన్నలు ౧ కొఱ్ఱలు ౧ కందులు ౧ శనిగెలు ౧ గోధుమలు. ౧ యల్లగిశలు ౧ కుసుములు ౧ (ప్ర)త్తి

ఈ భూమిలో పండుతావి.

ఈ పూర్తికి పశ్చిమం పాతేరు అనేది కానాల దగ్గర నుంచి వచ్చి కోయిలకుంట్లకు ఉత్తరం రెండు పరుగుల దూరాన ముంచినీళ్ల గోవిందిన్న దగ్గర కుముద్వతిలో సంగమం అవుతున్నది.

ఈ చారిత్రం వ్రాయించిన కరణాలు నందవరీకులు ముద్దు తేటుకువారుడు సుబ్బయ్య ౧౩ వయస్సువాడు.

బహుళ ౭ మంగళవారం ... స ౧౮౧౭ యువ వీభసి వీసాని దెలర్క్
బారాపుగ్రహ నారాయణరావు యలాకే కర్నలు మకెంజీ సాహెబు సర్వేయర జనరల్

84 మెకెంజీ వ్రాయించిన దగ్గరి గ్రామం కైఫియ్యతు.

పూర్వం పండె కోటకు దుర్గానుకు వాయువ్యము.

లను మూడామడ దూరాన కుముద్వతి నదీ తీరమందు అగస్త్యమ
హేశ్వరులు. శివాలయము ప్రతిష్ఠ చేసివుండిరి. తదనంతరం కలియుగ
మాదియందు జనమేజయమహారాజుగారు కేశవస్వామి. దేవాలయ
ము వుండగాను. కొంతకాలం జరిగిన పిమ్మటను యీ స్థలమందు
గొల్లవాండ్లు యిండ్లు కట్టుకొని వున్నందున గొల్లపాలెం అని వా
డికె వుండెను. అటుతరువాత ఓరుగంటి ప్రతాపరుద్రదేవమహా
రాజులకాలాన యీగ్రామం అహోబిల నారసింహస్వామికి వుయ్యా
లసేవకు ధారబోసియిచ్చివున్నందున వుయ్యాలవాడ అని గ్రామమునకు
పేరువచ్చెను. అని గ్రామస్థులు ప్రసిద్ధిగా చెప్పుతున్నారు. మరికొన్నా
ళ్ళకు గ్రామం స్వామికి నడవకుండా జప్తీ చేసి కొంతభూమి నేమకం
చేసియిచ్చినారు.

అటుతరువాత విజయనగరమందు శ్రీమద్రాజాధి
రాజ పరమేశ్వర శ్రీ వీర వీరప్రతాప శ్రీకృష్ణరాయలవారు పృ
థివీ సామ్రాజ్యము చేయుచుండగాను రాయలవారి వుప్పాండిగెం
వానికి యీగ్రామం యిచ్చివుండగా రాయలవారు గజపతివారితో యుద్ధంచేసి
జయస్తంభం వేసి అహోబిలాను విజయంచేసివుండిరిగనుక ఆవుప్పాం
84 డిగెంవాడు అహోబిలస్వామికి కొంత భూమి పొనుక. రాలకు మాన్యం
యిచ్చినాడు. యిందుకుదాఖలా యీగ్రామంలో వుత్తరదిశను
వుండే అగస్త్యేశ్వరుని దేవాలయంలో శిలాశాసనం పగిలిన తునక
పడివున్నది. అందులోనున్న కొన్ని అక్షరాలు శిథిలమైనవి గనుక

శకసంవత్సరములు వ్యక్తంగా అగుపడలేదు.

తరువాత అచ్యుతదేవమహారాయలవారి కాలకిరుదునద
క్షిణామూర్తి అనే ద్రావిడబ్రాహ్మణునికి యీగ్రామం అగ్రహారం సర్వ
మాన్యం చేసియిచ్చినందున అనుభవిస్తూవుండగా శ్రీసదాశివదేవ
మహారాయలవారి ప్రభుత్వాన సంస్థానాలరాజులకు కోవిలకుంటు
వగయిరా గ్రామాలు చెల్లుతూవుండగా యీగ్రామమున్నవారియి
లాకా అయినందున పరాగ్రహారం నడవకుండా బ్రాహ్మలకు జీవనోపా
యం జరిగేకొరకు కొంత భూమి మేర్పరచి యిచ్చినారు.

యీలాగున బ్రాహ్మలు భూమి అనుభవించుకుంటూ
వుండగా యీదేశం గోలకొండ బాదశాహాలవారి స్వాధీనం అయ్యెగ
85 నుక యీతరకాణ్యంలో కందనోలు తాలూకా కానాలలో ప్ర
రసిద్ధుడైన మజరి పాపిరెడ్డి అనేవాడు కొంత జమియ్యతు చేసుకొని
బాదశాహాలవారి కార్యంలోను కష్టపడుతూవుండినందున యీగ్రా
మంవారికి జహగీరు యిచ్చినందున అనుభవిస్తూవుండిరి. పిమ్మట
యీపాపిరెడ్డిగారి వంశీకులకే పడిగెపాదుమేలు దలయినది. కొన్ని
గ్రామములు నడుస్తూవచ్చెను. కొన్ని రూపాయలు పేష్కస్సు సహా
గాయిస్తూవుండిరి. కొన్నిసంవత్సరాలయీదలు కడపసుబామయా
నావాకి అయినందున మెనిమిదివేలు రూపాయలు పేష్కస్సు
యిస్తూవుండిరి - యీమజ్వరివారి వంశీకురాలైన పాపమ్మ అనే ఆయ
మ. యీగ్రామానకు యీశాసన్నపుమూల పేరుగదూరమునలరవే

రటుపాపంపల్లె అనే గ్రామం న డ్సి .ంచినది.

మరికొన్ని సంవత్సరాల మీాదట యీాపాపిరెడ్డిగారి
86 వంశీకులు మల్లారెడ్డి వరదారెడ్డి గారు వుభయులున్న వకరికొకరుయి
మిడికె పోక జవాగిరు గ్రామాలు విభాగంకావలెను అని వివాదపడి
పంచుకొన్న గ్రామాల తపశీలు

మల్లారెడ్డిగారి భాగం	వరదారెడ్డిగారి భాగం
౧ అల్లూరు	౧ వుయ్యాలవాడు
౧ కుప్పమళ్ల	౧ పడిగెపాడు.
౧ లింగందిన్నె	౧ కాతరవాడ
౧ రామాపురం	౧ పుచ్చకాయలపల్లె
౧ సంగపట్నము.	౧ జంబులదిన్నె
౫	౫.

యీాబాపున పదిగ్రామాలున్న చెరిసగంగా
విభాగం అయినది. పదకొండో గ్రామం వంటియద్దుపల్లె అనేది త
మ అూడబుట్టిన పెద్దబుచ్చమ్మగారికి. జవాగిరుయిచ్చి కడమా
పదిగ్రామాలు వారు వుభయులున్ను అనుభవిస్తూవుండిరి. వీరి
వంశకురాలయిన శిద్దమ్మగారు. యీా గ్రామానకు పశ్చిమంగ వీాప
మందు రామేశ్వరుని దేవాలయం గాకుండా మిదేవాలయం గ్భా
విగ యీాప్రకారం నిర్మించినారు.

87 వీరి వంశస్థురాలు యైన రామమ్మగారు కోటకు పశ్చిమా

సభా వితర్కించినారు. పూర్వీకదక్షిణం నాగమ్మ అనే ఆయమ సహాగా ఒక భావి తర్కించినది. గ్రామానుకు పశ్చిమంగా యేటిపాసన మల్లా రెడ్డిగారు చింతవనం వేయించిరెండు భావులు త్రవ్వించి శివాలయము న్నిర్మించినారు. వీరిసంబంధమైన సంగపట్నం మల్లారెడ్డిగారు పైనవ్రాసిన చింతవనానుకు ఉత్తరంగాను. పద్మనాభ్వాండ్లని చింతవనం వేయించి శివాలయము న్నుభావి న్ని ర్మించినారు. వరదారెడ్డిగారి యేలుబడిలో కత్తివారనే శివభక్తులు యీగ్రామాన జంగాలకు మఠంకట్టించి దివాణంవారిలో యరుకచేసి ఆమఠంకాపాడేందుకు పంచాక్ష యన్న అనే జంగంవానికికొంచెం భూమి మాన్యం యిప్పించినాడు.

కయిపవాండ్లనే రెడ్డి మిరాశిదార్లు గ్రామంలో వీరభద్రుని దేవాలయం కట్టించినారు. (బ) వశిష్ఠపురి వాండ్లనే బలిజవాళ్లు హనుమంతరాయదేవళం కట్టించినారు. — యీదేవుండ్లకు తగిన దీపారాధనలు నడుస్తూవుండెను. చన్నకేశవస్వామి దేవుడికి వసంతోత్సవ రథోత్సవములు. చక్కగా నడుస్తూవుండెను. కొన్ని దినాల మీదట బసాలత్జంగ్ దండులో యీప్రాంతం వచ్చివుండి యీపయ్యోలవాడు గ్రామం ముట్టడివేసి అందరిచేతను దండుగలు తీసుకొని హంగామా చేసి పోయినందున గ్రామం బస్తీలేకవుండెను. పూర్వం అహోబిలస్వామి వారికి యీగ్రామం అనుభవానుకు వచ్చి వున్నందున సంస్థానికులు ౩॥౦ చేసున్నరా

ష్టం గగ ౧౨ వరహాలునే మించియిస్తూ వుండిరి. యీగెలశామా రాయుడు అనే సరదారుడు దండులోవచ్చి కోటలో వున్నయిందు కాలబెట్టి చెన్నకేశవస్వామి రథమున్ను కాలబెట్టిపోయిరి యీ ఆవల వృక్షవంనడవక పోయెను. పూర్వం అగ్రహారీకులకు ఖ ౨ భూమి మాన్యం నడుస్తూవుండగాను యీ సంస్థానీకులు ఆ మాన్యం జప్తిచేసుకొన్నారు కొంచంగా భటవృత్తియిచ్చినారు.

యీలాగున జరుగుతూవుండగా సంగపట్నం మల్లారెడ్డిగారు చనిపోయినందున చినవరదారెడ్డిగారు రెండు భాగాలు అయిన గ్రామాలు తమవశం చేసుకొని సరకారుకు పదవరహాల వేలరూపాయలు పేషకస్తుయిస్తూవుండిరి. వారు చనిపోయిన తరువాత వీరి కొమా
69 రుడు బుచ్చిమల్లారెడ్డి మామూలు ప్రకారం పేషకస్తు రూకలు చెల్లించుకొని గ్రామాలు అనుభవిస్తూవుండగా వికారినామ సంవత్సరం శ్రీరంగపట్నం సుంబి బహాదూరు వారు పైన సవేతులయి వచ్చి కడప వగైరా దేశం కట్టుకున్నప్పుడు. యీ గ్రామాలు ఖాలా వేసుకొని పోయిరి. వీరికొమాళ్లు పెదమల్లారెడ్డి చినమల్లారెడ్డిగారు. మైసుం సంస్థానీకుడైన జయరామిరెడ్డిగారు చెన్నపట్నములో కుంపిణీ వారి దయసంపాదించుకొని దినం అయిదువరహాలు కుంపిణీవారు యిస్తూవుండగా వీరున్నవారు వియ్యాంకులు గనుక జయరామిరెడ్డిగారి ఆసరాలోనే వుండిరి. ఈలాగా శ్రీరంగపట్నం పోయిన బుచ్చిమల్లారెడ్డిగారు చనిపోయిరి.

సౌమ్యసంవత్సరం వరకు బహాదూరు వారి టిప్పుసులతాన్ వారు దొరతనం చేసిరి. సాధారణ సంవత్సరము లో హైదరాబాదు నుంచి మొగలాయి వారి ఫౌజు వచ్చి యీ దేశం తమ స్వాధీనం చేసుకొనిరి. గనుక సంస్థానీకులు అందరున్ను సరకారుకు రుజువు. అయిమామూ
90 లు పేష్కస్సు రూకలు యిచ్చేలాగున జవాబుసాలు చేసుకొన్నందున యిప్పటివలెనే గ్రామాలు సంస్థానీకుల వశం అయినది. పింగళనామ సంవత్సరములో సంస్థానీకులు పేష్కస్సు రూకలు చెల్లించక వారిని ..విచి నందున అసదల్లీఖానుని వారు దండు లో వచ్చి కాళయుక్తి నామ సంవత్సరము జ్యేష్ఠ బ ౹ లు యీ పొరు ముట్టడి వేసి నెల దినములు లడాయి చేసిరి. యీ లోగాను సంస్థానీకులు రూకలను వడంబడికె చేసుకున్నందున దండు తీసుకొని వెనక్కు సాగి పోయిరి.

రవుద్రి నామ సంవత్సరం చెన్నపట్నము నుంచి కుంపిణీ వారు యిలాకాకర్త లే మన్రో లు సాహేబుల వారు దండు లో వచ్చి యీ దేశం తమాము జప్తి చేసుకొనిరి. ఒక సంవత్సరం జమీందార్ల సందా పేష్కస్సు రూకరు తీసుకొని గ్రామాలు జారీగా వుంచి వుండిరి. దుర్మతి నామ సంవత్సరములో నెమ్మెస్సుం. సంస్థానీకుడైన నారశింహారెడ్డిగార్ని హైదుపరబి బళ్లారికి అంపించినందున యీ వుయ్యాలవాడ జమీందా
91 ర్లు భయపడి రాలూరాయక్రిష్ణాతీరానుకు పరారి అయినందున యీ తాలూకా గ్రామాలు జప్తి వేయించి కోయిలకుంటు తాలూకాలుకి మిళితం చేసిరి. ప్రభవ సంవత్సరములో వుయ్యాలవాడ జమీందార్ల

ప్రవహించి అప్పుడు కలెక్టరుచేస్తూ వున్న మేస్తరు సాహబ్బు సాహే
బులవారి వద్దకు పోయి తమ హవాలు చెప్పుకొన్నందున వీరికి నెల
కు ౧ం వరహాలు ధర్మహామేటు తరరు చేసి యిచ్చినందున ఆదే ప్రకారం
అనుభవిస్తూ యీ గ్రామాన వున్నారు. యీ జమీందారులుగా
౧౧ గ్రామాలున్ను శాలివాహన శకం ౧౭౩౩ అగునేటి ప్రజోత్పత్తి
నామసంవత్సరం వరకు కోవిలకుంటు తాలూకు లోని మిగత గ్రా
కదపసుబాలోకి కుంపిణీవారికే చెల్లుతూ వున్నది.

యీ గ్రామానకు దక్షిణపు సమీపంగా కుముదవతి అనేనది
ప్రవహిస్తూ వున్నది. యీ నదియేటి గడ్డలను కపిలబావుల వల్ల కొంచెం
బాగాయతు అవుతున్నది.

92 యీ గ్రామానకు అష్టదిక్కులయందు వుండే చిన్న గ్రా
మములు

౧ గ్రామానకు తూర్పు అరపరుగు దూరమున నొస్సం తాలూ.
యిజారదు

౨ అగ్నిమూలను కోయిలకుంటు తాలూ బాడిదె మ్మ్రనూరు
ముకోట లు పరుగు దూరాన వున్నది.

౩ దక్షిణం అరపరుగు దూరాన తిమ్మాపురం కాయలపా
డై ౪ పశ్చిమంగ సమీపం నొస్సం తాలూ. రూపలగుడి.
౫ నిరుతి మూలను రెండుపరుగుల దూరాన జంబులమ
డుగు తాలూ పాపయపల్లె

1 వాయువ్యం మూలగా ౮ పరుగు దూరాన పడిసెపాడు గ్రామం
2 ఉత్తరం ఆమడ దూరాన గ్రామం ముదిరిపాడు.
3 ఈశాన్యం మూడు పరుగుల దూరాన కందనోలు. గ్రామం
బొంతకుంట

యీగ్రామాన పండే ధాన్యాలు.

౧ చిత్తజొన్న ౧ కొఱ్ఱలు ౧ ఆరికెలు ౧ శనగలు
౧ గోధుమలు ౧ పెసలు ౧ కందులు ౧ పత్తి
౧ యెల్లగిసె ౧ కుసుములు ౧ నువ్వులు.

యీప్రకారం పండుతున్నది.

దేవాలయములు వర్షాంతరాలు కైఫియతులో వ్రాసినది.
జమీందారుని కైఫియతు. అలాహాదాదా... శ్రీ

యీప్రకారం వ్రాసి యిచ్చిన కరణాలు.

ఆరువేలవారు.

౧ కిష్టన్న కొమారుడు పుల్లయ్య
౧ వెంకటప్ప కొమారుడు. సుబ్బయ్య

ఖతా నెం. ౧ మహే. .. స్వ ౧౮౧౨ యు పరిశీలించి వ్రాసినది
లక్ష్మణరావు. గారు. నారాయణరావు ఆలంకే కరణాలు వెంకటాంజి
సాయి. సరవి యర జననం

౯వ తా. మే నెల ౨౪ తా. ౧౮౧౭ సం.

కోవిలకుంట్ల తాలూకులో దాఖలు అయివుండే మౌంజే బొంతగుంట్ల యొకట కైఫియతున్ను యీందు లోనే గాలివరం కవిలె నకలు సవరో వున్నది.

అకుటోబరు ౧౬ తాయి. ౧౮౧౭ సం॥

శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి యొకట గారి మఠం బొంతకుంటు యొకట కైఫియతు.

పూర్వం కలియుగారంభమున నను మనుష్య దావపరయుగంబున యొకనదీకాంత విష్ణుదేవుని గూర్చి తపస్సు శాయగా ఆవిష్ణుదేవుడు ప్రసన్నుడై నీతపో మహాత్మ్యంబునకు మెచ్చితి. కోరినవరంబు సంగెద. వేడుమనిన యానదీకాంతయు తనుత సంతోషితాంతరంగ వైరంగదుత్వం. గమంగ శాంగనాతింగ

పుంగవా జంగమ స్థావర కళాంతర సంచరా వేద వేదాంత వేద్యా పురాణ
పురుషోత్తమా చతుర్దశ భువనాధీశ్వరా జగద్రక్షకా మీదర్శ
నమాత్రంబున సకల పాప ప్రజంబులు బోంగి నాతపంబు ఫలి
యించెసాయుజ్యము పొంద చున్నాతి రేని వారు తరంబుగ తీరత
లంబున వసియించి కావేరీనదిని ధన్యతవహింప జేయు తిలి నాస
మీపంబున వర్తించి తత్ప్రకారంబున నన్ను ధన్యత వహింపజే
యుండని ప్రార్థించినను ద్దేవుండు మండట కొన్ని దినంబులకు
94 చంద్రవంశోద్భవులయిన పాండవుల రజ్యా నివాసులై వచ్చెదర
ప్పుడు. నీమనోభీష్టంబుగా వించెదనెను. ను:= అనంగాభూమి.
దానికి ముదంబుగా వించువాడను. గనుక కుముదుండను. నేను
నీయందు వసియింపగలవాడను. గనుక నీకు కుముద్వతి యను నా.
మంబాసంగితినని తత్ప్రవాహ కారత్నంబును వీడొల్పి తత్క్షణంబు
ననద్దేవుండదృశ్యుండై తరువాత కొన్ని దినంబులకు పాండవుల రజ్యా
నివాసులై వచ్చియచ్చట నిచ్చియుండగా వారి దేవతార్చనలో విధుల
చక్రమై పూజలందుచుండె ఆపాండవులాస్థలంబు విడిచి
ఆవలబోయెన్నాటు ప్పుడు. యీస్థలం శ్రీశైలప్రజ్యా భూమి యగాగంటి
మద్దతోటి మహానంది శ్రీ అహోబిల మహా స్థలాలకు సామీప్యమందు
తోటి మహాస్థలమందు కొండ జరిన వృద్ధి వించినందున జర్రె లు
అనే నామ దేయం కలమ హానదికు ముద్వతి యుబయ నదీ సంగ
మ . గా యీస్థలమందు నిల్చి గలవాడనుగాని మీ వెంబడి

వచ్చు వాడను. కాన నీ స్వప్నమందు చెప్పగా పాండవుల వారు ఆ సాం
95 లగ్రామం ఆ స్థలమందు ప్రతిష్ఠ చేసి ఆమరువాడు ఆవల సాగిపో
వు చూ తూర్పు తట్టున కుముద్వతీ స్నానంబు చేసి తత్తీరాం[illegible]
న ధర్మరాజానుజుడైన భీముండు శివ(ప్ర)తిష్ఠ చేయగా పాండవు
లద్దేవు న్ప్రార్థించి ఆవల పోయిన పిమ్మట (శ్రీ) విఠలేశ్వర స్వామి
కుముద్వతీ తీరాన వెలసి యుండగా ఋషుల చేత పూజలందుచుండగా కొం
న్ని సంవత్సరాలకు ద్వాపరంబు జరిగి కలియుగం వచ్చిన తరవాత
రం కొన్ని సంవత్సరాలకు కలియుగమందు (శ్రీ) మన్మహారాజరాజ
కందర్ప రాజకం తీరవరాజపరమేశ్వర రాజాధిరాజైన శివమహా
దేవరాయలుంగారు పెనుగొండ రత్న సింహాసనారూఢులై పృ
థివీ సామ్రాజ్య పరిపాలన చేస్తూ వుండగా వారి ఏలుబడి కమ్మ
96 ల్లనగరం అనే గ్రామమందు వుండే శిశువులు పశువుల దొడ్లు క
మే పేని మిత్తమై గల మామకు పశ్చిమదిక్కున సమీపారణ్యానకు
పోయి వుండగా ఆ పాండురంగ విఠలేశ్వరస్వామి శిశువు రూపు
ఆ చిన్నవాండ్లకు న్నిముందుగా అరణ్యమందు వుండగా ఆ చిన్నవా
నితో కలసి గచ్చకాయలు ఆడి ఓడిన వాణ్ని ప్రతిదినం అదే ప్రకారం
పైకొండు తూం వుండి యీ చిన్నవాని పట్లు [illegible] పెట్టుంపు[illegible]
తెలియక యొకదినము తమ పెద్దవాండ్లను వెంటబెట్టుకవచ్చి వారి
కి చూపగా ఆ పెద్దవాండ్లకు దర్శనం కాక చిన్నవాండ్లకు దర్శనం అయి
నందున పెద్దవాండ్లు భయపడి చిన్నవాండ్లను ప్రొద్దుగలుగ -

యుండ్లకు చారరమ్మని చెప్పిపోయిరి. తరువాత చిన్నవాండ్లు యప్పటివలె
నే సంచరించి ప్రొద్దుగలుకే యుండ్లకు పోయిరి. ఆ పొద్దుటిదినమే.
శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య్యోభయ వేదాంతాచార్య్యులయి
న శ్రీ పరాశరభట్టరాచార్యులువారు దివ్యతిరుపతులు సేవించేని
97 మిత్తమై శ్రీరంగమునుంచి తిరువేంచేసి కమ్మర్లనగరం ప్రవేశించి
యుండగా వారికి ప్రత్యక్షమైనేను పాండురంగ విఠలస్వామిని
గారుమానుకుప శ్రీమదివుటాన్ చెరువు చంతనతాం త్రిజోవనపు
ధ్యానమందు భూవాసమై యున్నాను. అక్కడికి వచ్చి మద్విప్రత్యం
కిందత విరించినట్లు అయితే సాలగ్రామ మళివచ్చి దర్శనమౌం వెయ్యా
వున్నాను. అని చెప్పి ప్రతిష్ఠ చేయించమనిరి. గనుక అదేప్రకా
రం పెనుగొండ నగరత్న సింహాసనారూఢుడై పృథివీసామ్రా
జ్యపరిపాలన చేస్తూవుండే ప్రభువైన శివమహాదేవరాయలదగ్గ
రకి శ్రీముఖం వ్రాయించి పంపించగా ఆ శ్రీముఖం చూచి పెరయూరు
గ్రామం బదివానురంగనాథవడియలు అనేటిలవారిని పంపించగా
ఆరంగనాథవడియలు ఆచార్య సన్నిధికివచ్చి వారి అనుజ్ఞప్రకా
రం ఆమద్విచెట్టు కింద త్రవ్వించగా సాలగ్రామం కనపడెను. ఆసాల
గ్రామం శ్రీపరాశరభట్టరువారు తీసియింస్థలమందే గుడికట్టించ
మని రంగనాథవడియలకు చెప్పిన డిశద్ధమో పరియంతరం తమ
దేవతార్చనలో వుంచుకుని గర్భగృహం సిద్ధం అయినపిమ్మట సాల
గ్రామమును బింబమును ప్రతిష్ఠ చేయించి ధ్వజారోహణం

ప్రతిష్ఠ చేయించిరి. గనుక ఆచట్టురు వారి సాంభమాన స్థలం అనిన్నీ
౯౮ అప్పుడు శాలివాహనశకవర్షంబులు ౬౨ ౨ అగునేటి విశ్వావసు సంవ
త్సర మాఘశు ౫లు శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండపిపీలికాది
చరాచర స్థావర సూక్ష్మ వైకుంఠ వామన శ్రీధర హృషీకేశ పద్మనాభా
ది చతుర్వింశతి నామానేక సహస్రనామప్రియ శ్రీపాండురంగ
విఠలేశ్వర స్వామికి అగ్రహారనిర్మాణం రంగకోనేలగర్భగృహం
చెరువు పొంచినది. మధ్యమం కోవెల వెలిగోయిరు పార్శ్వాలాంబా
లు బంతలు ౫౦౦ యాం స్థలం పూజారికి మాన్యం ౫౧ యాం ప్రకారం
ఏర్పరచినది. రంగనాధవడీయలు. అనిన్నీ పూర్వీకులు అయినవా
రు అంటూ వుందురు.

శాలివాహనశకవర్షంబులు. ౧౦౦౭ , SS.1007

A.D. 1085 అగునేటి క్రోధన సంగ్గ పరియంతరం ౪౭ సంవత్స
రాలు రంగదేవరాయలు యేలెను. క్షయ సంగ్గ ఆరభ్యం భావ సంవత్స
రపరియంతరం సంవత్సరాలు ౩౬ కిగకేం ౧౦౭౬. పరియంత
రం బొద్ధవరాయలు. యేలెను శాలివాహనశకవర్షంబులు ౧౦౭౭
A.D.1155 అగునేటి యువనామ సంగ్గ బొద్ధవరాయలకొమారు
డు సిద్ధమ వారదేవరాయలు యేలెను. శాలివాహనశకవర్షంబులు
౯౧౧౨౧. A.D.1199. అగునేటి సిద్ధార్థినామ సంగ్గ పరియంతరం
సదాశివదేవమవరాయలు. యేలెను. శాలివాహనశకవర్షంబులు
౧౧౭౫ అగునేటి యధిరోద్గారినామ సంగ్గ పరియంతరం రామదేవ

రాయలు యేలెను. శాలివాహన శక వర్షంబులు. - - - - -
1126లు ౧౧౭౬ అనగానేటి రక్తాక్షినామ సంవత్సర చైత్ర శు ౧౦ లు వందనవ
నం వసంత దేవమహారాయలు శ్రీపాండురంగ విఠలేశ్వరస్వామికి పడి
డితరాలను గడిశావలను బిందెశావలను కార్తీకదీపోత్సవ వసంతో
త్సవ అనేక విధ కైంకర్యాలకు ఉత్సవాలకు భోగంవారికి రుమ్మర్గనగరం
ఆయాలవారు శ్రీపాండురంగ విఠలేశ్వరస్వామి సేవకా వృత్తి నిమి
త్తం కొలువు బడికి యిచ్చినది. ఖ ౩౧౪ మూడు పుట్లు తెమ్మందుంలో
గడపూజార్ల స ౧. ఖ ... పుట్టెడు యెకోను ఖ ౪౧౪ నాల్గుపుట్లు
లో మన్యం దుం యేర్పరచి యీ స్థలాన గ్రామనిర్ణయంచేసి శ్రీపాండు
రంగ విఠలేశ్వరస్వామికి సమర్పించినది. గ్రామనామధేయం చింత
లలో పెట్టినది. గనుక చింతలపల్లె అని యీ ప్రకారం పెద్దలు అంటు
వుందురు. శాలివాహనశకవర్షంబులు. 1217. ౧౧౩౯ అగనేటి
యీశ్వరసం ౧ ఆరబ్ధం ౧౦ సంవత్సరములు. పరియంతరం సదాశివ
దేవమహారాయలు యేలెను. శాలివాహనశకవర్షంబులు. ౧౧౪౯
అగనేటి సర్వజిత్తునామ సం ౧ భాద్రపద ... దేవరాయలు స
100 దాశివరాయల సం ౧ సంహరించి రాజ్యం తీసుకొనెను. రెండో సం ౧
కమ్మర్గనగరం తీసుక కృష్ణాకావేరి పరియంతరం యేలెను. క్రొత్త
పూర్వీకులు చెప్పగా వింటల ... శాలివాహనశకవర్షంబు
లు. ౧౧౬౦ అగనేటి విళంబినామ సం ౧ అనంతరాయలు దేవ
రాయలను సంహరించి ౧౪ యిరువైనాల్గు సంవత్సరాలు యేకచక్రంగా

చేసెను. అని అందురు. శాలివాహనశకవర్షంబులు ౧౧౭౪ అగునే
టి విరుధిరోద్గారి నామ సం॥ నందనపవనం వసంతదేవమహారాయలు
వచ్చి అనంతరాయలను సంహారించి ఆ భూమిని తీసుకొని యేకచక్రం
చేసెను. అని విందుము. శాలివాహనశకవర్షంబులు ౧౧౮౦
అగునేటి విభవ సం॥ ఆదిగా నందనచక్రవర్తి పూర్వపశ్చిమదక్షి
ణసముద్రాలు వృత్తరం హిమరధిపర్యంతరం భూపరిపాలన
చేసెను. యీ॥ సం-మే పత్నీయుక్తమై కాశికి గంగాస్నానార్థమై
పోయి అకట దక్షార్ధ రజస్వల అయినందున యోగనాగాలు
నడువక చిక్కెగనుక అప్పుడు బ్రాహ్మణుల పిలిపించి నా యో
గనాగాలు నడిపించితే నా రాజ్యంలో అర్ధరాజ్యం యిస్తాను. అని
ముద్దులు మారే ఖ్య చౌడేశ్వరి గణపతి సూర్యచంద్రాదుల
101 సాక్షిపూర్వకంగా ... నం చేసెను. గనుక ఆ బ్రాహ్మణులు
... సంతోషపడి దోషపరిహారము చేసి. రాజు యోగనాగాలు త
మ మంత్రయుక్తి చాతన నడిపించగా స్వర్గలాభం చేరెను. అటు పిమ్మ
టు. శాలివాహనశకవర్షంబులు ౧౨౧౦ అగునేటి నందన సం॥ కా
శీనుంచి బ్రాహ్మణులు వచ్చి పూర్వం యిచ్చిన దానం మాకు యి
మ్మని అడిగితే ఆనందన చక్రవర్తి ~~[illegible]~~ పూర్వం కాశీ ఘట్టమంద
తాను వారికి యిచ్చిన వచనప్రకారం దానం యిచ్చెను. నందనచక్ర
వర్తి చాల దానంబట్టిన వైదికులు. గనుక నందవైదికులు. అనే పేరు
వచ్చెను. అనే వాడికె కద్దు. శాలివాహనశకవర్షంబులు ౧౨౩౦

అగునేటి కొలక సం॥ హరివార దేవరాయలు. వారి ప్రభుత్వంతా
శాలివాహనశక వర్షంబులు. ౧౨౩౨ అగునేటి సాధారణనామ సం॥
తాగాయతి హోబళరాజు ప్రభుత్వం చేసెను. శాలివాహనశకవ
ర్షంబులు. ౧౩౧౭ అగునేటి శుక్లనామసం॥ శ్రీ మదనంతావతా
.. అఖండబ్రహ్మానంద వేదశబ్దశాస్త్ర హృదయ పారావార శ్రీ
మదన. . . . నామప్రియ శ్రీ పాండురంగ విఠల స్వామికి ప్ర
తాపరుద్రుడు. సదరు వ్రాసిన ఖ౹౹ ౧౮ నాల్లు పుట్లనంద నేను ౬ ఉ
ముగా ఖ ౩౨ ౧౮ ముప్పయిరెండు . . . . . . ఊవప్పుడు.
దేవపరనియితి నామ కరణం. - - - గోత్ర. వశిష్ట . . .
102 త్రయం యిందుకు సాఖ . . . . వరం ఆయకట్టు మెరుపరచి అష్ట
దిక్కు . . దిక్కులా పొలిమేర . . - - - - - గ్రామనామ
ధేయం చింతలకుంట . . . . . నందున చింతకుంట అనే పేరు. పెట్టి
శ్రీ . . . . ండురంగ విఠలేశ్వరస్వామికి సేవికావృత్తి . . . . త్త
మై సమర్పించినది. అని పూర్వీకులు పాడుదురు. యీ ప్రతాపరుద్రుడే
పుత్సవవిగ్రహాలు చేయించి సంప్రోక్షణ చేయించెను. అని అందురు. శా
లివాహనశకవర్షంబులు. ౧౩౧౨ అగునేటి ప్రమోదూతనామ సం॥
ప్రతాపరుద్రుడు. కట్టించిన దిశ్రీ పాండురంగవిఠలేశ్వర స్వామి
కోవెలకు మూడు ద్వారాలముఖమంటపం ౧ యీ వుత్తర ద్వారం
అంచున బృందావనం ౧ దీపోత్సవానకు శిలాస్తంభం ౧ యీలా మంట
పానకు వాయువ్యం మహాలక్ష్మీ దేవాలయం ౧ పూర్వ ధ్వజారో

హాలం స. త్వం అయితే విస్తరించి కట్టించినది. ౧ శాలివాహన శక వ
ర్షంబులు ౧౩౭౫ అనునేటి స్వభాను సం॥ నృశింహదేవరాయలవా
రి ప్రభుత్వంలోను భూరి జ. విజయనగరం పెద కోవెల కట్టించిన
ది. రంగస్వామి కోవెలకు రెండో ముఖ మంటపం ౧ ఆలాయం చున
స్వామికి యెదురూగా గవు ఉ సడి ౧ శాలివాహన శకవర్షంబులు
103 ౧౩౬౦ అనునేటి . . . - - - . . సం॥ భోగం పెదకో
వెలకుంటు స్వామి . . . - - - - ద్వారగోపురయుక్తంగా కట్టించి
నమెద . . . . లు పాకారం మొంచి దక్షిణం ధ్వజారోహణ
. . . - - - . . . . యిందుకు ప్రత్తరం పాకారం మొంచి
ఆ ఆగ్నేయ సహితంగా ఆంజనేయస్వామి దేవాలయం ౧ శాలివాహన
శకవర్షంబులు. ౧౩౬౮ అనునేటి నందనసం॥ నృశింహదేవరాయలు
ప్రభుత్వంలో భోగం భోగరాయి చిన కోవెలకట్టించినది. గర్భగృ
హానకు నైరుతివయూ లనతల బోల మంటపం ౧ దానికి తూర్పున
హోమ మంటపం ౧ పూర్వ పశ్చిమ ద్వారాలు వుంచి కట్టించిన రెండో
పాకారం ౧ దీనికి తూర్పున మహా ద్వారాలకు ఆగ్నేయప్రదిక్ష
ణ కట్టించిన కోనేరు ౧ దేవాలయములో పరష్పు బండలు పరు
పించిన కలం ౧ శాలివాహనశకవర్షంబులు. ౧౩౬౭ అనునేటి మన్మ
థ సంవత్సరం భోగం దాసనరి లక్ష్మి కట్టించినది. మహాద్వారాన
కు యీశాన్య భాగాన ఆలకు మంటపం ౧ శాలివాహనశకవర్షంబు
లు. ౧౪౧౦ అనునేటి ప్లవంగసంవత్సరం శ్రీ పాండురంగ విఠలేశ్వర

స్వామికిపడితరాలకు పూజలకు సేవలకు తిరుణాలమహోత్సవా
నకు నృశింహదేవరాయలు సమర్పించిన అగ్రహారాలు విఠలాపు
104 రం .. చిన ... పూర్ణగ్రామాలు రెండు అనిన్ని పెద్దలు. . . .
. . . వారువాడుతుంటూ వుందురు. శాలివాహనశకవర్షంబులు
1509. ౧౪౩౧ అగునేటి శుక్లనామసంవ్స కృష్ణరాయలవారి
కాలకిర్దన భాకరసంనలమన్నెని గారు శ్రీపాండురంగవిఠలేశ్వర
స్వామికి సేవలకుగాను సమర్పించినది. సొదరదిన్నె పొలాన చేను
ఖ ౨౧౦ మూడుపుట్లావేదుం శాలివాహనశకవర్షంబులు. ౧౪౭౪
అగునేటి పరిధావినామసంవ్స సదాశివరాయలవారి కాలకిర్దన
మూర్తి కృష్ణమరాజు శ్రీపాండురంగవిఠలేశ్వర స్వామికి తిరు
ణాలమహోత్సవానకుగాను సొదరదిన్నె పొలాన సమర్పించినభూ
మి. ఖ ౬।।౩।।।౧ తొమ్మిది పుట్లా పద్మతుంప దూద్దుమంత
లు వ్యయం సొదరదిన్నె పొలాన ఖ ౧౨।।। ౩।।౧ పండ్రెండు పుట్లా
పద్దెనమందు పద్దూద్దు ముంతలు యీప్రకారం సమర్పించినారు.
అని అంటూ వుందురు. రెడ్ల పైన వారు శాలివాహనశకవర్షంబులు
౧౪౭౨ .. అగునేటి ప్రమాదీచనామసంవ్స శ్రీపాండురంగవిఠల
స్వామికి తోపు తిరుణాలమహోత్సవానకుగాను . . . . . . పర్తి
105 కృష్ణమరాజు కట్టించినది. రంగశాలవెలకు. . . . .
తోను మంటపం ౧ యీసంవత్సరమే శాలవెలమంటు . . . .
సమర్పించిన భూమిఖ ౨ ... యెనిమిది పుట్లావేదు.

దు॥ . . . . పురంధరుడు నరుడు యేమంటే రెండు పాలు
కారాలను నెడుమ వుండే శాసనంలోకి సగం విరిగిన . . యినతే పై తల
యుతంబ పోయినదో కాని యవరికి తెలియదు. అని అందురు క
డు మూడి గ . . . . అట్లు పోయిన సంఖ్య సగంలో వుండిన కైఫియతు
మధ్య మధ్య వుండే అక్షరాలు కొన్ని కొన్ని కనుపడవు. కనుబడిన
అక్షరాలు వ్రాశినది. యేమంటే ౧౧ యూడిగాజ . పాలిమే . . . .
. . . . . శిలయు ప్రతిష్ఠ పాలిమేర ము . . . .
లు మరమాన్యం బడిన క్షేత్రము ఖం గాను . యీశ్వరుని మా
న్యం మట్టును పడమటి మేర నిప్పి . . అందుకు వుండేది . . . .
. . నా . . . సు తూర్పు వచ్చి ఆ వనం పడమర వడిన్ని దక్షి
ణం బడిన్ని ఉత్తర మేర . యీ మధ్య మంపాలం తురకాల ము
హోత్సవా . . . సమర్పించినది. ఖ ౧ యెనిమిది పుట్లు అవభృ
థస్నానానవ సంతపై భవ క్షీరాబ్ధి శా . . . త . . డైన వనమంటు
పస్థలమందుల ప న్నెర ము హోత్సవాలకు ఖం ౧ . . . . యు
106 ఖ ౧ ౪౦ యెనిమిది పుట్లు యేదుం . . . తూల కావేలమంట్ల
పాలం ఉలనే పజ . . . . . వారిఊరిలు పడమర . . ౧ దళవాయి
నా ద . . . . . ఊరిటు స్థలం ౭౧ పుట్ల యుం పు షాపుల ఊరిటు ౭౨
ఉద్యం రాం . . చేనూం ఉరిటు ఖ ౧ - ౨. యెనిమిది పుట్లు యేడు
దము నుర్లి శ్రీ లక్ష్మీ భూవరుండైన సకలాం పరిపూర్ణుండై భాగవతా
ధీనుండై వారిద్యానవారాయు డాయుండై రామరాజు పోత్తుండై మూర్తి

రాజు పుత్రుండైన కృష్ణమరాజు తథాంతాది సూర్యోపరాగపుణ్య
కాలమందు కృష్ణానదీతీరమందు శ్రీపాండురంగవిఠలేశ్వరప్రీ
తిగాను సోమరదాన్నోదకదానధారాపూర్వకముగాను త్రివాచకముగాను
త్రిశుద్ధిగా ఆచంద్రార్కస్థాయిగా ధారబోసి సమర్పించిన భూదా
నధర్మశాసనము.

శ్లో॥ సామాన్యోయం ధర్మసేతుం నృపాణాం
కాలేకాలే పాలనీయో భవద్భిః॥
సర్వానేతాన్ ప్రస్త్ర న్నివాలాబ్ధిర్ధ్వేంద్రాన్
భూయోభూయో యాచకేరామచంద్రః॥

అనియీప్రకారం లిఖించిన . . . . . . నం౧ . . . సాలి
వాహనశకవర్షంబులు. ౧౪౯౩ అగునేటి ప్రజోత్పత్తినామసం॥
107 1570. A D. కార్తీక శు ౧౨ లు. శ్రీమద్రాజాధిరాజ రాజపరమే
శ్వర శ్రీ వీరప్రతాప తిరుమలదేవమహారాయలుంగారు. పెను
గొండ రత్నసింహాసనారూఢులై పృథివీసామ్రాజ్యంచేయు,
చూపుండగా శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయక వేదవేదాంత
వేద్యపురాణపురుషోత్తమ చతుర్దశభువనాధీశ్వరుండైన శ్రీ
పాండురంగవిఠలేశ్వర పెరుమాళ్ళకు ఆత్రేయసగోత్ర ఆపస్తంబ
సూత్ర, సోమవంశోద్భవులైన శ్రీమహామండలేశ్వర నందెల
నరసింగరాజుదేవమహారాయలుంగారి పౌత్రుడున్ను తిమ్మరాజుదేవ
మహారాయలుంగారి పుత్రుడున్నైన నరశింగరాజుదేవమహా

రాయలుంగారు అనంతములైన దండములు సమర్పించియిచ్చి
నధర్మశాసన క్రమమెట్లనగా తిరుమల దేవమహారాయలుంగా
రు మహారాజ్యం కరానకు పాలించిన శేనాటి శీమలో కొలవెలకుంట్ల
కు చెల్లేబడిన కొప్పర్ల గ్రామం అందుగల కాడారంభం నీరారంభం
. . . . కట సువర్ణాదాయం ఫలవృక్ష సహితంగాను తూర్పున
కు ప్రుప్పల వారి పొల .. లో .. యును ఆగ్నేయప్రమాలు దక్షి
ణానకు పెదకొప్పర్ల .. పొలిమేర మోయనున్ను. - -
108 మేరపడమటి. .. పొలిమేర వాయువ్యప్రమాలు నందవరం పొలి
మేర వుత్తరానకు వల్లె .. పాటిపొలిమేర యీశాన్యప్రమాలు యీ
దరి. చతురస్రమైన చిన్న కొప్పర్ల గ్రామం పశ్చిమం సాలుకొ
విలకుంట్ల పాండురంగవిఠలేశ్వర్లకు త్రివాచకంగాను. త్రికరణ
శుద్ధిగాను సమర్పిస్తిమి. యీ ప్రమాణానకు యెవరు తప్పినాను
మాతృపితృద్రోహం చేసిన వారు.

శ్లో॥ స్వదత్తాం పరదత్తాం వా యో హరేతి వసుంధరాం
షష్టిర్వర్షసహస్రాణి విష్టాయాం జాయతే క్రిమిః
యీ ధర్మానకు యెవరు తప్పినాగాని శునక మాంసం సురా
శేవించిన పాపాన పోదురు. అనికొలవెలలో లిఖించిన శాసనం
శాలివాహన శకవర్షంబులు. ౧౫౬౭ అగునేటి శ్రీముఖ
సం॥ . శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకులైన కోనవెల
కుంట్ల పాండురంగవిఠలేశ్వరులను ఆత్రేయసగోత్ర. ఆపస్తంబసూ
త్రయజుశ్శాఖాధ్యాయులైన సోమవంశోద్భవులైన శ్రీమ
109 న్మహామండలేశ్వర నందెల నరశింగరాజు. దేవమహారాయలుంగా
రి పౌత్రుడున్ను తిమ్మయ్య దేవమహారాయలుంగారి పుత్రుండై
న నరశింగరాజు దేవమహారాయలుంగారు అనంతములైన దండ
ములు. సమర్పించియిచ్చిన ధర్మశాసనక్రమమెట్లన్నను అనియీ
ప్రకారం కొంత కొంత కనిపిస్తూవున్నది. కొదువా అక్షరాలు కను
పించక మణిగిపోయి వుండే శాసనం కోవెలలో మద్వారం గంటంచు
న ౧ స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు
౧౪౦౬ అగునేటి సర్వజితునామ సం॥ కార్తీక శు ౧౫లు శ్రీమ
దఖిలాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీర శ్రీ రంగరా
యరాయదేవమహారాయలుంగారు. పెనుగొండ పట్టణమందు.
రత్నసింహాసనారూఢులై పృథివీ సామ్రాజ్యం చేయుచుండగాను.
శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండైన శ్రీ పాండురంగవిఠ
లేశ్వరుల దివ్య శ్రీపాదపద్మంబులకు ఆత్రేయసగోత్ర ఆపస్తంబ
సూత్రయజుశ్శాఖాధ్యాయులైన శ్రీమన్మహామండలేశ్వర.
110 నందెల నరశింగరాజు పౌత్రుడున్ను కృష్ణమరాజు పుత్రుండైన వెంక
టాద్రిరాజుగారు అనంతములైన దండములు సమర్పించియిచ్చి
న ధర్మశాసనం

మాన్యంకరానకు చెల్లే కొవెలకుంట్ల శేషులాను
శ్రీపాండురంగవిఠలేశ్వరుల అమృతపళ్లకు అంగరంగవైభ
వాలకు రామానుజకూటానకు పాలకీసేవలకు తిరుణాలమ
హోత్సవానకుయు విమోదత్తైనశేవలకు చెల్లివచ్చే గ్రామాలు
ఇంతకుంటు విర్తలాంసరం చిన కొప్పెర్ల సోదరదిన్నె గ్రామా
న తిరుణాలమహోత్సవానకు విడిచి పొలమున్న కొవెలకుంట్ల
ను పల్లెసూలను చెల్లివచ్చేక్షేత్రాలు వర్తనలున్న కొవెలకుంట్ల
గ్రామనకు మాన్యసాధ్యనకాల యెంతనయెన్నికలవల్ల వచ్చేదిన్ని
యీతథా ఆధిసోమగ్రహణపుణ్యకాలమందు సమర్పించి సర్వమా
న్యం చేస్తిమి. యిందుకు మరేమి అటంకాలు లేకుండా నడుపుదుము.
యీ ధర్మానకు యెవరు తప్పినా తమ తల్లిదండ్రులను కాశిలో చంపి
న పాపానపోదురు. మా ... సేప్తు . కెలగికు కటమాంసంపెట్టి
111 కసుర . . . క కాశిలో తిన్నపాపానపోదురు. యిటువంటి యిచ్చిన
ధర్మశాసనం

శ్లో॥ దానపాలనయోర్మధ్యే దానాచ్ఛ్రేయోనుపాలనమ్.
దానాత్స్వర్గమవాప్నోతి పాలనాదచ్యుతంపదమ్॥
ఏకైకభగినీలోకే సర్వేషామేవభూభుజాం॥
నభోజ్యా నకరగ్రాహ్యా విప్రదత్తా వసుంధరా॥
స్వదత్తాం పరదత్తాం వా యోహరేతి వసుంధరాం
షష్టిర్వర్షసహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః

మద్వంశజాః పరమహీపతివంశజా వా
యే భూమిపాస్సతతముజ్జ్వలధర్మచిత్తాః
మద్ధర్మమేవ సతతం పరిపాలయంతి
తత్పాదుకేద్వయమహం శిరసా వహామి ॥

అనికొన్ని వేలలో మొదటి గోపుర ద్వారం
అంచున విఖించిన శాసనం ౧ యింకా మధ్యరంగమం . . . పరప్పు
బండల మీద విఖించిన అక్షరాలు వున్నవి. దేవాలయములోకి వచ్చే
పోయేవారు శ్రీ పాండురంగ విఠలస్వామికి సమర్పించిన దండ
ములు నూర్ల తమ తమ నామధేయాలున్నూ విఖించినారు గాని శా
సనాలు కావు. శాలివాహన శకవర్షంబులు ౧౭౧౪ అనేటి
నందన సం॥ శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామికి జిల్లేళ్లరాయ
లు కట్టించినది. . . . శాలివాహనశకవర్షంబులు ౧౭౩౪ అ
12 నేటి పరిధావి . . . సం॥ శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి
దేవాలయములో జిల్లేళ్లరాయలు కట్టించినది. బావులు ౨ రెండు.
అనిన్ని చెప్పుదురు. శాలివాహనశకవర్షంబులు ౧౭౬౨ అనేటి
విక్రమ సం॥ ఆరభ్యం ఖురుశకం ౧౨౭౩ అనేటి ఖర సం॥ వర
కు ౧౧ సంవత్సరాలు పాండె సిద్ధరామప్పనాయుడు యేలెను.
శాలివాహనశకవర్షంబులు ౧౭౭౪ అనేటి నందన సం॥ తో
గాయతి ఆ ఖురుశకం ౧౨౮౨ అనేటి విశ్వావసు సంవత్సరం వర
కు స॥ ౧౯ కి ఆలంగిరి వారి ప్రభుత్వం. వీరి ప్రభుత్వంలో బీజా

పురం లోకి ప్రవేశం చెల్లుతూ వుండెను. అని విందుము. శాలివాహన
శకవర్షంబులు. A.D. 1666. ౧౫౮౮ అనునేటి పరాభవ సంవత్సరాగా
యుతి ఆఖరు శకం ౧౬౧౭ అనునేటి యువసంవత్సర వరకు సంవత్సరాలు
౩౦కి ఆలంగీరు వారి తట్లునుంచి వచ్చిన. తానీ.. షావారికి గోలకొండ
లోకి చెల్లుతూ వుండెను. యీ ప్రభుత్వంలో అయినక్కైఫియతు వేసే
మంటే శ్రీ పాండురంగ విఠలేశ్వరస్వామికి జొల్లే శ్వరాయలు కట్టించిన
తేరు శిథిలమై పోయి వుండగా ఆళ్వమరాజులు పెరమరాజులు కట్టించిన
తేరు ౧ శాలివాహన శకవర్షంబులు. A.D. 1696 ౧౬౧౮ అనునేటి
ధాతు సంవత్సరం ఆరంభం ఆఖరు శకం ౧౬౨౯ అనునేటి సర్వజిత్తు సంవత్
వత్సరం వరకు ౧౨ సంవత్సరాలు. దావూద్ఖాను వారి తట్లునుంచి
113 గద్వాలవారి ప్రభుత్వం వీరి ప్రభుత్వంలో అయినక్కైఫియతు
వేసేమంటే కోరవెలకుంట్లపాలానను చింతకుంట్లపాలానను మధ్యే
శాలివేరను కారపాంతులు. తిమ్మారెడ్డి లావణ్యం చినబ్బాపాడి ౧ [illegible]
చింతకుంట్ల పాలెంలోనే మరి. నోటి ప్రోవన పశ్చిమం సౌందరదిన్నె పాడి
మేర వుత్తరం ... ట్లువవారి చేను తూర్పు దండెల చేను దక్షిణం మొదలు
గడ్డం ముశిరి .. రెడ్డి కట్టించిన కుంట ౧ శాలివాహన శకవర్షంబు
లు ౧౬౩౪ అనునేటి నందననామ సంవత్సరం ఆరంభం ఆఖరు శకం
౧౬౩౩ అనునేటి ఖరసంవత్సరం వరకు సం ౧౪ కి అబ్దుల్ నబీఖాను వారి
రి ప్రభుత్వం శాలివాహన శకవర్షంబులు. ౧౬౩౪ అనునేటి నంద
నసంవత్సరం ఆరంభం. ఆఖరు శకం. ౧౬౬౦ అనునేటి రాక్షసనామసంవ

త్సరం వరకు సంవత్సరాలు ౨౭ అబ్దుల్ ఖాదరు మాసుఖాను వారి
రి(ప్ర)భుత్వం శాలివాహన శకవర్షంబులు. ౧౬౬౧ అనునేటి శు
ద్ధి ఆరంభం ఆఖరు శకం ౧౬౫౭ అనునేటి బహుధాన్య సం||
వరకు సం|| ౨౭ కి అబ్దుల్ మజీదు ఖానువారి ప్రభుత్వం శాలి
వాహన శకవర్షంబులు. ౧౬౫౧ అనునేటి ప్రమాదీచ సం|| లాగా
యుతి విషు సం|| పరి శకం ౧౬౫౩. పరియంతరం బనగానపల్లె
ఫజులల్లీ ఖాను వారి ప్రభుత్వం శాలివాహన శక వర్షంబులు.
N4 ౧౬౫౪ అనునేటి చిత్రభాను సం|| మొదలు ఖాన వాబులు నవర
ఖాన వాబు సర్వ - - - - - - ఖ అప్పుడు ముత్యాలపాడు నె
సంబట్టి వేశి వారి సైన్యం అంతా కూడ వచ్చి కోట వెలకుంటు కోటమీ
ద ముట్టడి వేసి వుండగా రంగనాయకుల దేవాలయము లోపల ఫజు
లల్లీఖాను దుకాణా మంతరు చేసి వుండెను.

వెలపట వున్న షాహుకారులు మీదికి కమ్మి చేసి దేవాలయం
తీసుకొనవలెను. అని ఆజ్ఞ శ్రీ రాయగారు దేవాలయము మీదినుంచి బా
రికిలాలు బజారులో యుద్ధం చేస్తూ వుండిన దినములు కొండికి
బారనియ్యక పోయిరి. యీరెండు మూడు దినములు నుంచి దేవాలయ
ములో ఖాజా వుండవద్దు అని కాజావున్న వారిలో ఒకరికి వళ్ళమండి
చెప్పినారిక కష్టాలం చేస్తూ వున్నందున మీ అనుభవం మీరే అనుభ
వించేరు అని చెప్పినవారైరి. తర్వాత దేవాలయము మీదికి కమ్మి
నప్పుడు. నేసంరంగారెడ్డి ముత్యాలపాటి రంగప్ప నాయుడు మొ

దళైనసంస్థానీకులుతమతమస్సైన్యాలతోకూడా బండిదొడ్లలున్నెత్తు
న వేసుక యెనుగలబారులు చేసుకుంటూన్నప్పుడు పరమటివారిశిం
5 ట్టున్న ప్రాండతిసిమందిలోను . . . . యీలోగా వున్నట్టు
బొబ్బిళ్ళను సంహరించిరి ఆయుద్ధంలోనే ఫిరంగిదెబ్బలను గర్భగృ
హంలోని బాండుబండవిరిగిపడిబాంబడు చిన్నం ఆ యెనుగను క
నాటిసుంచి అరుగా బంబ(ప్ర)త్యక్ష. వేదు. వృద్ధవం అయిన సాలగాల
మానక్రై ప్రాణబత ఆ హెందిపాంరాధన ఆరుకాలమహోత్సవ అంగ
రంగవైభవాలు మొదలైన శేవలు నడుస్తూ వున్నవి. యీ ఫిరంగి
దెబ్బలకే దేవాలయం పెలకాలంపై తలనతీర్చి వున్నయిటికె గోడ
మధ్యమధ్య శిధిలం అయిపోయినది. శాలివాహనశకవర్షంబులు
౧౬౭౪ అనునేటి చిత్రభాను సమ్మే సర్వరభానుడుయే తెను.
శాలివాహనశకవర్షంబులు. ౧౬౭౫ అనునేటి స్వభాను సం।। ఆ ఖ
రుశకం ౧౨౮౫ అనునేటి సర్వజిత్తు సం।। సరోసనలు ౫౭. పరియంత
రం అబ్దుల్ వాహబ్ ముబారకుని వారి(ప్ర)భుత్వం. శాలివాహనశకవ
ర్షంబులు. ౧౬౮౦ అనునేటి సర్వధారి సంవత్సరాయోల్ల. ఆఖరుశకం
౧౬౮౯ అనునేటి దుర్ముఖి సం।। వరకు సంబపరియంతరంతులు
116 ప్రల రశీదు మియ్యాన్ వారి(ప్ర)భుత్వం లో అయినక్రైఫీయతు యు.
. . . . . . పాపా మియ్యాన్ అమలులో మన్మధ సం।। బసాలజంగు ముడ
వతభానవా ఖ. గారు వచ్చి తెల్లపురి దగ్గరదిగివుండగా పెండారీ
వాండ్లు వచ్చి(శ్రీ)పాండురంగస్వామి తేరు కాలచెప్పిపోయిరి. శాలి

వాహాన శకవర్షంబులు ౧౨౦౦ అగునేటి విళంబి సంవత్సర వరకు సం ౯
పరియంతరం అబ్దుల్ హాశిమ భానుని వారి(ప్ర)భుత్వం శాలివాహన
శక వర్షంబులు ౧౨౦౧ అగునేటి వికారి సంవత్సర తాగాయిత ఆఖరు శకం
౧౨౦౪ అగునేటి శుభకృత్తు సంవత్సర వరకు సంవత్సర ౪ బహాదూరు (ప్ర)భు
త్వం వీరి(ప్ర)భుత్వంలో ఆయన కైఫియతు యేమంటే శంహాజీ పంతు
లు అమలు చేస్తూ వుండి (శ్రీ)పాండురంగ విఠలస్వామి దేవాలయం
శ్రేటి పట్టణాకారం నైరుతి మూలాల పశ్చిమ భాగం కలాధి రామ ఘంటు పం
లో బిన నోడ ఛోలమై వుండగా ప్లవ సంవత్సర కట్టించబడినది. కలం ౧ ధ్వజ
స్తంభం శిధిలమైయుండగా (ప్ర)తిష్ఠ చేసిన ధ్వజస్తంభం ౧ శాలివాహా
న శక వర్షంబులు ౧౨౧౧ అగునేటి సౌమ్య సంవత్సర వరకు సం ౭ కిసు
117 లతాను వారి(ప్ర)భుత్వంలో . . . . శకవర్షంబు
లు ౧౨౧౯ అగునేటి సాధారణ సంవత్సర తాగాయిత ఆఖరు శకం ౧౨౨౦
అగునేటి కాళయుక్తి సంవత్సర వరకు సం ౧ పరియంతరం అసద
ల్లీ ఖానుని వారి(ప్ర)భుత్వం శాలివాహన శకం ౧౨౨౧ అగునేటి శు
ద్ధార్థి సంవత్సర చందూలాల (ప్ర)భుత్వం సం ౧ శాలివాహన శకం
౧౨౨౨ అగునేటి రౌద్రి సంవత్సర తాగాయిత కుంపినీ వారి(ప్ర)భు
త్వంలో అయిన కైఫియతు యేమంటే (శ్రీ) పాండురంగ విఠలేశ్వ
రస్వామికి ఫుగారావ్ మన్నింబి వదుస్తూ వచ్చిన అగ్రహారాలు గ్రామా
. . . . నడిచే భూమి మయూరా రామా వారి(ప్ర)భుతాలు లోసర
కారు దాఖలా అయిన భూమిగా కనిపించినది ఖుసుబా పాలానతిరు

ణాలమహోత్సవానకు గానునడిచే అప్పాలచేను. అనేస్థలం ఖం॥
సొదరదిన్నె పొలానత శిహోదీపారాధనకు నడిచే అప్పాలచేను అ
నేస్థళం ఖం॥ వుభయం స్థళాలు ౨ చేను ఖ ౧ సరకారుదాఖలా
చేసుకున్న దుర్మతి సం॥ లాగాయతి మంత్రోలు సాహేబుల
వారు శ్రీస్వామివారి శిహోదీపారాధన నిమిత్తం నెల ౧కి కం ౭రా
యి గ ౧౬౦ చొప్పున నిష్కరుష చేసి యిస్తూవచ్చె కలం ౧యీ
118 ప్రభుత్వంలోనే రక్తాక్షి సం॥ మంత్రోలు సాహేబుల వారు జ
మాబందిని . . . . కువలన ఇప్పుడు దేవస్థానం
శిథిలం అయినది. తేరు ఖిలమై పోయినది. అని చింతగుంట్ల కరణా
లు మనవి చేయగా మంత్రోలు సాహేబులవారు మనవి చిత్తగించ
బచేతీకి పోయి దివాను రామచంద్రరావు అప్పలారావు ముని
షీ గోవిందరావు మూలాన వప్పచౌడప్పగారి ముఖాంతరం కైఫీయతు
వ్రాయించి యిప్పించమని శలవు ఆమెను గనుక అదే ప్రకారం వ్రా
యించి యిచ్చినందుకు ప్రతి సం॥ యీ ప్రకారం నడిచే లాగున నిర్ణయం
చేసి సుదామదు నడిచే రథోత్సవానకు ఆమాలు అచ్చప్ప మారి
ఘత్తున మంత్రోలు సాహేబులవారు పంపించినది. గ ౩౦ మున్పై వ
రహాలు యిదిగాక యీ ప్రభుత్వంలోనే మంత్రోలు సాహేబుల
వారు ప్రైకం అంపించి తేరు కట్టించమని శలవు యిచ్చినందున
అమాలు శేషగిరిరావు శిరస్తాదారు వెంకటాలియుల వారు మా
రిఘత్తున క్షయ సం॥ కట్టించిన తేరు. ౧ యీ ప్రభుత్వంలోనే

రాసాహేబులవారి శలవ్రు ప్రకారం అమీలు అప్పారావు శిరస్తా
దారు వెంకటరాయలవారు మదేవాలయ. ములుకొ గర్భగ్రహం
119 ము ఆంజనేయస్వామి దేవాలయమున్ను గార చేయించిన దినకం
1231 అగనేటి ప్రమోదూత నామ సంవత్సరం శాలివా
హన శక వర్షంబులు 1233 అగనేటి ప్రజోత్పత్తి నామ సం॥
భాద్రపద మాసం యీ ప్రకారం బింతకుం టుకరణాలు మల్ల
మరాజు అమ్మిరాజు అమ్మప్పగారు కుంపిణీ సరకారు ధర్మగాని
సాహేబుల వారి తాబ్యా లక్ష్మీనారాయణరావుగారి వల్ల వెలసియుబ్బి
నకైఫియతు ————

కోవిలకుంట్ల తాలూకు మొవ్వ జేబో
డెమ్మనూరు జమీందారు అరిమపు
రెడ్డి బుచ్చమ్మగారి కైఫియతు -

120 పూర్వం కలియుగమాదియందు జనమేజయమ
హారాజులవారు భూసంచారం వచ్చివుండి అహోబిలక్షేత్రము
నకు యీశాన్యభాగమందు కుముద్వతీ తీరమున శివకేశవుల
ప్రతిష్ఠ చేసి పోయివుండిరి గనుక తదనంతరమందు మరికొన్ని సంవ
త్సరాలు వడిచినంతట వోరుగంటి ప్రతాపరుద్ర దేవమహారాజు
లవారు యీరేనాడు ముతికినారు. శ్రీమద్రాజ్యం ఏలు తూర్పుంద
గా సదరు దేవాలయములు వున్న జాగాన కొందరు రయితులు
కొంచపాటిగా ఒక పల్లె కట్టుకొనివుండిరి. యిట్లా వుండగా ప్రతా
పరుద్ర దేవమహారాజులవారి పెదతల్లి పినతల్లి గార్లకు యీ కుము
ద్వతి నదికి యిరుపార్శ్వములు కొంత భూమి యేరుపరచి యిచ్చి
వున్నందున పెదతల్లిగారు అచ్చట ఒక గ్రామం నిర్మించిరి. గనుక పెద
యమ్మవారు అనే గ్రామం పేరు పొందివుండేది. అప్పుడు పెదఅమ్మ
గారు ఓరుగంటినుంచి వెంబడి వచ్చిన బ్రాహ్మణులను భటవృత్తి మా
న్యాలు యేర్పరచి యిచ్చి యిండ్లు వాకిండ్లు సహా గా నిర్మించి యిచ్చి
నందున ఆ గ్రామంలో వారు గంటం వారనే పేరు గలిగిన వారు
పదియిండ్లవారు వున్నారు. ఆ గ్రామానకు పశ్చిమం సమీపమందు
121 చినతల్లిగారు యున్న ఒక గ్రామంగా పూర్వం వున్న కొంచపాటి
పల్లెను బందోబస్తు చేసి గ్రామం వసతి చేయించి ఆయమ్మ సహా గా
ను కొందరు ఓరుగంటినుంచి వచ్చిన బ్రాహ్మణులను భటవృత్తి మా

న్నాలు యిచ్చివున్నందున ఆ గ్రామానికి పెదయమ్మినాయుడు అని
వాడికెవున్నది.

తరువాత విజయనగరమందు నృశింహదేవమ
హారాజుల గారు రాజ్యం చేస్తూవుండగా వెలిగోటి అల్లమరాజు
గారు గ్రామమును పరుగుకులోగా సమీపమందుకు ము ద్యాతితే
రమందు అలదాపురవు నిజకె గ్రామం నిర్మించి పదునలుగురు వి
ద్వాంసులకు ౩౬ 110 పొలం పద్దెలుగ వృత్తులు యేర్పరచిస
ర్వామాన్యం అగ్రహారం ధారవోసి యిచ్చినారు యిందుకు దాఖ
లా గ్రామ కరణాన్ని మల్లపురి వెంకటాచలం వద్దకడితే లో
దాఖలా వ్రాసి వున్నది

తదనంతరం శ్రీ ముదిలి బాంధి రాజు రాజపర
మేశ్వర శ్రీ వీరప్రతాప కృష్ణదేవమహారాయలు వారు విద్యాన
గరమందు రత్నసింహాసనారూఢులై పృధివీసామ్రాజ్యము
చేయుచుండగా సోమరసు పెదతిరుమలయ్యగారు గ్రామమును
ఆగ్నేయ భాగమందు సమీపమందు తనపేర తిరుమలాపురమని
బతకాలమం నిర్మించి యిరువైనలుగురు యోగ్యమయిన బ్రాహ్మ
122 లకు యిరువైనాలుగు వృత్తులు చేసి ౧౧౦ పొలం సహిరణ్యోద
కదాన ధారాపూర్వకంగా గృహోపకరణాలు సహా ధార
వోసి యిచ్చినందున ఆ గ్రామాన బ్రాహ్మలు వాసం చేసుకొనిస

ర్వమాన్యం అనుభవిస్తూ వుండిరి. యిందు . దాఖలా గలుమకర
ణాం వెంకటాచలము వద్ద కడితెంలో దాఖలా వ్రాసి వున్నది.

తరువాత శ్రీ వీరప్రతాప అచ్యుత దేవరాయమ
మహారాయులు గారు విద్యానగరియందు వజ్రసింహాసనాసీనుల
యి భూమిపాలిస్తూ వుండగా సారంపాపినేయుడు. గలమాను
కు దక్షిణాం పరుగు దూరమైలు గాను మెసుం దాలివట్లో అయితురు
శ్రీవైష్ణవులకు కాంతగా శ్రీవిష్ణుపురం అని అగ్రహారం నిర్మించి
అందుకు పొలం ఖ ౧౬౦కి తువ్వచేను ఖ ౩ రేగడ చేను ఖ ౮౬౦
వృభయం పండెందుకు ట్లాయిద్దమల చేను అయిదు వృత్తులయే
రుపరచి సృహోపకరణాలు లో ధారబోసి యిచ్చినందున అనుభ
విస్తూ వుండిరి. యిందుకు దాఖలా కరణం మజుమూరు వద్ద తేఖ
లూ వ్రాసి వున్నది. — —.—

తదనంతరమందు విజయనగరమందు శ్రీవీ
రప్రతాప సదాశివ దేవమహారాయలు. పృథ్వీసామ్రాజ్యము
123 చేయుచుండగా శ్రీమన్మహామండలేశ్వర సోమవంశాధీశ్వరులయి
న ఆత్రేయస గోత్రపవిత్రులయిన అరవేటి బుక్కరాయలు
గారి ప్రపౌత్రులయిన తిమ్మరాజుగారి పౌత్రులయిన తిమ్మ
రాజుగారి పుత్రులయిన చినతిమ్మయ్య దేవమహారాజుల

గారికి సదాశివరాయలవారు నాయంకరం పాలించిన చినయమ్మ
నూరచత్త్రై అవుడుగానే మల్లాపుర అగ్రహారీకులు అను
భవించే పొలం ఖ॥ ౧౪ తిరుమలాపురం అగ్రహారీకులు అనుభ
వించే పొలం ఖ॥ ౧౦ యీరెండు అగ్రహారాలలో కలిసి వచ్చే భటువృ
త్తిమాన్యం ఖ॥ ౧౪ వెరశి ఖ॥ ౧౧౪ యీ భూమి సర్వమాన్యంగా
అనుభవిస్తూవుండి కృతం శుక్లత్రయం కప్పంవాని కెలువు యిస్తూవుండ
గా సదరవూరు చిన తిమ్మయ్య దేవమహారాజులుగారు సదాశివదేవ
మహారాయలగారి ఆనతినిప్పైన వారిశిన రెండు అగ్రహారీకులకు
భటువృత్తి దార్లను సహాగా శుక్లత్రయం కానుకప్పములు మన్నించి
సర్వమాన్యంగా సహిరణ్యోదక దాన ధారాపూర్వకంగా ధారబోసి
యిచ్చినారు. యిందుకు దాఖలా గ్రామంలోనున్న కేశవస్వామియ
దేవాలయమువద్ద ఆంజనేయస్వామియు శిలాప్రతిమ వద్ద శాసనం
పాతివున్నది. శాలివాహనశక ౧౪౬౬ అగునేటి క్రోధి సం॥
కార్తీక శు ౧౨ లు వేయించిన శాసనం వున్నది.

124 యి ..... సదాశివదేవమహారాజుల వారి ప్రభు
త్వంలోనే శ్రీమన్మహామండలేశ్వర ఆత్రేయస గోత్ర పవిత్రులయి
న సోమవంశాదీశ్వరులయిన శ్రీకృష్ణపాదారవింద ద్వితీయసేవ
కులయిన నిశ్శేష భూదాన చక్రవర్తులయిన పరమదాక్షిణ్యకుల
యిన పదవాక్య ప్రమాణజ్ఞులయిన అరవేటి బుక్కరాజుగారి.

ప్రపౌత్రులయిన తిమ్మరాజుగారి పుత్రుడు చినతిమ్మయ్యదే
వమహారాజులవారికి సదాశివదేవమహారాయలుగారు నా
యంకరానకు పాలించిన ఘండికోట దుర్గంకింద తాళ్ళపొద్దటూ
రి సీమలోని పోరగాలము. తమకు చెల్లెలైన పినయమ్మనూరి కరణా
లకు శాలివాహనశకం ౧౪౭౦ (1548) అగునేటి కీలకసంవత్సర మాఘ
శుద్ధ ౭లు తమకు చెల్లెలైన అప్పకుసీమలోని పోరగాలవం పినయమ్మ
నూరులో షష్ఠంగసంవత్సరంలోన కరణీక మాన్యాలను న్ను వృత్తి
మాన్యాలను న్ను వరిమళ్ళను న్ను తీసుకొన్నము. ఇందు యీరథ
సప్తమి పుణ్యకాలమందు శ్రీవెంకటనాథుని సన్నిధిని త్రివాచ
కముగాను ఆచంద్రార్కస్థాయిగా సర్వమాన్యం చేసినారు. యిందు
కు దాఖలా సదరు దేవాలయం ద్వారం వద్ద శిలాశాసనం వున్నది.

25 యీ సదాశివదేవమహారాయలవారు రాజ్యంచే
లుచుండగాను. శాలివాహనశకవర్షంబులు ౧౪౭౨ అగునేటి
సాధారణ సంవత్సర చైత్ర బ ౧౦లు శ్రీమన్మహామండలేశ్వర
ఆత్రేయసగోత్రపవిత్రులైన సోమవంశాధీశ్వరులయిన
శ్రీకృష్ణపాదారవింద ద్వితీయదేవరులైన నిర్ణమా
దాన చక్రవర్తులయిన పరమధార్మికులయిన పదహార్నప్రమా
ణజ్ఞులయిన అరవేటి బుక్కరాజుగారి ప్రపౌత్రులు తిమ్మరా
జుగారి పౌత్రులు చినతిమ్మయదేవమహారాజులుగారు.

అహోబిలస్వామివారికి కొంతభూమి యిచ్చినట్లుగా గతిలువ
స్తులు ప్రసిద్ధిగా వాడుకుంటున్నారు. యిదిగాక ఆంజనేయస్వామి
వద్దనే ఒక శిథిలమైన శాసనం వున్నది. అందులో పైన వ్రాశిన శకమున్న
చిన తిమ్మయగారి గోత్రము. వంశము ప్రపౌత్రులపరియంతం
వ్రాశినది. అందులో అహోబిలస్వామి అనిమట్లుకు అగుపడుతు
న్నది. యింతభూమి అనిస్థళనిర్దేశాలు అక్షరాలు శిథిలమైనందున
అగుపడలేదు ——————

126 తరువాత శాలివాహనశకం ౧౪౭౦ అనేనేటి కాళయు
క్తినామసంవత్సర మార్గశిర బ ౭లు శ్రీవీరప్రతాప సదాశివరా
యులవారి దొరతనంలోను. శ్రీమన్మహామండలేశ్వర రామరాజు
తిరుమలరాజయ్యగారికి అప్పుకు శీమనాయంకరానకు చెల్లుతూ
వుండగా శ్రీసదాశివరాయలవారు విజయనగరమందుమంగ
దకొండ్రాజుకు రాయసింహాసనానకు చెల్లే శీమలతల్లానుమంగ
ళమహాజరికాలు పైపన్నకానుకెతకట్టుబడి దామ్మతికెంప న్న
అ. పెచ్చుంశిదత్తయుం పెదవేములసహా సర్వమాన్యముగాను
ధర్మశాసనం వేయించినప్రకారం తిమ్మరాజు మలరాజయ్యగారు
తమకు చెల్లే అప్పుకు శీమలో నిబొడె వ్యవసూరిమంగళవారి
జులకు వారు అచ్చేపన్నకానుకె కట్టుబడి దామ్మతికెం మొదల
యినది. అప్పుకు శీమకు సహాగా సర్వమాన్యంగా చేయించినారు.

యిందుకుదాఖలా సదరహు దేవాలయమునకు తూర్పుభాగ
ముందు శిలాశాసనం వున్నది. ——

యీప్రకారం నృసింహదేవరాయలవారిప్రభుత్వం... బాగాయతిసదాశివరాయలవారిప్రభుత్వంవరకు అగ్రహారాలు బత్తెవృత్తులు అనుభవిస్తూవుండిరి. గనుక యింతలో
27 రాయసంస్థానం విడిచి విజయనగరం . . ..దులయిబ్బి దేశములు
తురుష్కులకు అయినందున యీ రేనాడు ములికినాడు సీమకున్ను వారి ఫౌజువచ్చి ఆక్రమించారి గనుక ఆలవాయలకు యవరికిసాయంకి రానుఁ నడవక అగ్రహారాలు నడవకపోయినందున అగ్రహారాలు వృజాడు అయి బత్తెవృత్తులు విదేశగతులయి పోయిరి. తరువాత శ్రీభాష్యపురం అగ్రహారం వున్నజాగాకు సమీపమందు గట్టు మీద బత్తకాపువాడు నాగిరెడ్డి అనేవాడు. గ్రామం నిర్మించినందున నాగిరెడ్డిపల్లె అని గ్రామనామధేయంగలిగి కొన్ని సంవత్సరాలు వుండి పిమ్మట ఆ గ్రామము మున్ను వృద్ధిపొందక వృజాడు అయిపోయెను

యిట్లా వుండగా అరి.. గపరెడ్డి పుల్లారెడ్డి అనే అతడు ప్రబలుడుగా కొంత సిబ్బంది వుంచుకొని గోలకొండపాదషాహాంలవారి దయకుపాత్రుడయి కొన్ని ఖద్ధములయందు బాలా మహానతు చేసి యరగుడి హానుము ధ్గుండం జమాగిరు తెచ్చుకొని

అనుభవిస్తూ వుండెను. అప్పుడు బోడె వెన్నమారు గండికోటలో
కి వెళ్లుతూ వుండెను. నాగిరెడ్డిపల్లె . . . . మొఖాజేగా వుండెను.
యీ వాను మధ్యందరం యుద్రుగడి అనుభవించే వారుటుండగా
పు అయినవుల్లారెడ్డికి . మించిరెడ్డి, వెంగళరెడ్డి అనియి
128 ద్దరు కొమార్లు వుండిరి. యిందులో వెంగళరెడ్డి పెద్దకుమారు
డు. మించిరెడ్డి చిన్నకొమారుడు. వీరు యిద్దరున్ను పుల్లారెడ్డి కా
లం చేసిన తరువాత గ్రామాలు యేలుతూ వుండిరి. యిందులో పుల్లా
రెడ్డికి చిన్నకొమారుడైన మించిరెడ్డికి పెదశేషారెడ్డి అనే కొమా
రుడు వుండెను. వెంగళరెడ్డికి పెదక్రిష్ణారెడ్డి అనే ఆయన వొకరు వుండి
చాలా ప్రబలుడై సరకారు వారిలో శాస్నాం విశేషం సంపాదించి
శాలివాహనశక ౧౬౦౩ దుందుభి సంవత్సరంలోను. సదరవాయి బో
డె వెన్నయారు గారి మమున్న నాగిరెడ్డిపల్లె సహా జాగీరు తెచ్చుకొ
ని అనుభవిస్తూ వుండిరి. రెండు సంవత్సరములు. మటూచు నాగిరె
డ్డిపల్లె నడిపించినది. తరువాత సరకారులలో అమాతెకారులను
క్రిష్ణారెడ్డిగారికి అసమాధానంగా నడుచుకొన్నందున నాగిరెడ్డిపల్లె
మాత్రం జప్తి అయి జంబులమడుగు తాలూకాలోకి మిళితమయి
పోయినది. బోడె వెన్నయారు మొదలయిన గారి మాలు మట్టికు క్రిష్ణా
రెడ్డి అనుభవిస్తూ వుండగా పెదక్రిష్ణారెడ్డికి పినతండ్రి కొమా
రుడైన శేషారెడ్డి అనే ఆయన స్వహస్త్యంలోయి. యిది కెలేక బో
డె వెన్నయారు గారి యంచేరి ఆ గారిమత గనువచ్చే అయివేజు శేషారె

డ్డిగారే అనుభవిస్తూ వుండిరి. యీ వర్తమానం క్రిష్టారెడ్డి గారు
కడపలో వుండగా విని మంచి . . . తో ఆయన ఆ తడున్న అర్ధాంశా
నుకూ భాద్యస్తుడుగాని అర్హుడు కాదు. గదా అని అంగీకరించి వుండె
ను. గనుక యీ శేషారెడ్డి గారు ఆంగీరస సంవత్సరం మొదలుకొని
129 డెమ్మనూరు మట్టుకు అనుభవిస్తూ వుండిరి. నాగిరెడ్డిపల్లె క్రమేణా వృ
జాదు అయిపోయె గనుక శ్రీముఖసంవత్సరంలో గోలకొండ యేలు
పూలతట్టునుంచి . . వ్యవహారస్తుడు. రంగనాథ తరఫు దాలమ
హల్లాతహాయుగారు శ్రీమద్రాజనాది పటుర్ణనిరతులయిన గురుమే
టి వెంకట్రామ సరోవయాంజుల వారికి సదరహు నాగిరెడ్డిపల్లె ఇంవరహాలకు
శెలా అయం మక్తాగా నిషూరుపరచియిచ్చి హా . . . గారిపే
రఫరవానా వెలయించియిచ్చి తామ్రశాసన పత్రం వ్రాసియిచ్చి
నందున సరోవయాంజుల వారు అదే ప్రకారంబులు అయి నాగిరెడ్డిప
ల్లెబస్తీచే సిరియితులను కుదిరించి గ్రామంకి శిస్తుబందు చేసి అను
భవిస్తూ వుండిరి. యింతటియందు రగుడివాను మద్దుం దం వగిరాపెద క్రి
ష్టారెడ్డిగారు వారి వంశీకులే అనుభవిస్తూ వచ్చినారు. ఆ తయి పియ్యాలు
వారి వంశావళి సహా సాంగోపాంగంగా హనుమనిగుండ శ్రీ పైయంతు
లూదాఖలా వున్నది. శేషారెడ్డి గ్రామం అనుభవిస్తూ వుండగా అప్పను
సంస్థానం వారికి హనుమనిగుండ వారికి చిరద్దు వచ్చి అబ్దులాపురం . . .
. . . . యములజేమియాతు చేరిలదాయికి శేషారెడ్డిగారి తట్టునుంచి
మమ్మలు పోయిన నేమని . . . . . చనిపోయినందున . . . . . .

జెంటాజి నైతురక . . . . చేను మాన్యము యిచ్చినారు.
నడుస్తున్నది. సదరు శేషారెడ్డిగారు బాలిరెడ్డి వెంకమ్మనూరు అనుభవిస్తూ
వుండి గాలిమానకాం చవాంటి దిగారా బాగిల బురుజులు కట్టించి
నాడు. ౧౦౦ అంగిరస సంవత్సరములాగాయతు ఖరసంవత్సరము వరకు యి
రువై సంవత్సరాలు అనుభవించినారు. . . ———

తరువాత శేషారెడ్డి చనిపోయెను గనుక యితని
పెండ్లాము వెంగమ్మగారు న్నమ్మట్టువారికాం మార్కె ౧ కొమారుడు బు
జ్జిరెడ్డి వుండెను. యీ బుజ్జిరెడ్డి బాలుడు గనుక వెంగమ్మగారే వ్యవహా
130 రం విచారించు కొంటూ వుండి గాలిమానుకు వుత్తరం. సమీపంమే
టికి పోయే దారివలెల చింత చెట్లు జువ్వి చెట్లు వగయిరాలు వనంవే
యించినది. యీమె దినములలో కొమారుడు చిన్నవాడు అయినందు
న దివానాంలో ఆసరా సంపాదించే కర్తలు లేక పోయినందున గాలిమాం
వర్మనాం నకు సరకారువారు పేషకేషు కబూలు కావలెనని తకరా
రు చేయగా అప్పుడు మునాసబుగారు అయిన పేషకషు ౧౦౦౦ వెయ్యి
రూపాయలు యిచ్చేలాగున కబూలు అయి సాలుబసాలు పేకంది
వానాంనకు చెల్లిస్తూ వుండె మిగిలిన ఆయివేజు తాము అనుభవి
స్తూ వుండినారు. యింతలో వెయ్యి దానా వారికి కడపసుభా ఆయెను
గనుక నాగిరెడ్డిపల్లె ఆ(గ్రా)వారాంనకు మామూలు ప్రకారం షేర(త్రి)
యుం నిడుపవేజాంస్తి రూతలు కబూలు చేయించినందున కొన్నిదిన

ములు ఆప్రకారం యిచ్చిన తరువాత నిరావిహారం చేయక, జాలక
సరకారు తగాదాలిండా అయినందున గ్రామం సర్కారువారే జప్తి
చేసుకొనిరి. యీ వెంగమ్మకు మారుడు బుచ్చిరెడ్డి బుద్ధిమంతు
డయి దరబారు అంటె మాన్యములు ప్రకారం పేష్కేసు రూకలు
యిచ్చుకొని యీనాము గ్రామం అనుభవిస్తూ వుండెను. యీ బుచ్చి
రెడ్డి గ్రామంలో వూరు వాకిలి వద్ద గొప్ప బురుజు పెట్టించినాడు.
అతడు దేవహనుమంతరాయ ప్రతిమె వున్నది. గనుక హనుమంతరాయ
ని బురుజు అని పేరు పొందినది. .

యీ బుచ్చిరెడ్డి . . . కొట్లో బతికి దివానఖానా కట్టించి
నాడు. యిట్లా వుండగా కడప మయానా వారి రిస్తు బందిలో చె. . .
నగు నీమియ్యా వారు కొంత సిబ్బందిని సవార్లను సాత్తువం చేసుకొ
ని బూదెవ్వనూరు గ్రామం లుటాయింతామని ఆసక్తి చేత వచ్చి
131 కోట మినా పొంచి బైట వుండే కోటసగం లుటాయించే వరకు బు
చ్చిరెడ్డి గారు కోట లగ్గాలు పెట్టి ఎదురుగా వచ్చి యీప్రకారం మీ
రు చేయవచ్చునా అని అడిగితే అప్పుడు వూరులు లుటాయించవద్దు
అని శిబ్బందివారికి తాకీదు చేసి బుచ్చిరెడ్డి గారిని గూడా పెదపసు
పులకు పిలుచుకొని పోయి యింగం దినాలు వుంచుకొని నాకు ఖర్చులకు
చాలక చాలా శ్రమపడుతూ వున్నాను. యేమైనా మాయకు సహాయము
చేయకుంటె కూడదు అని నయభయాన అడుగగా అప్పుడు 1000
రెండువేలు వరహాలు పొందుపులు తెమ్మలు అయివచ్చి అదే మేరకు మెబల

గుమజమూంరు చెల్లించినాడు. తరువాత బుచ్చిరెడ్డిగారు కడపకు
నవాబు సాహేబులవారి తావుకు పోయి వీరు కబూలాతిబా
పున అయివేజు మాచేత పుచ్చుకుంటూ వుండగా మద్యేగని
మియ్యావారు యీ ప్రకారం అన్యాయం చేసినారే మేము యిట్లా
నిర్వాహకం చేయవలెను. అని అడిగితే అప్పుడు నవాబు సాహే
బులవారు చెప్పిరి గనుకే దా ఏయిడి కాలవవగయిరా కొన్ని గ్రా
మాలు మీకు అర్ధాంశకర్తలయిన మాను మద్దుండం పెదకృష్ణారెడ్డి
వారు లోగడ కొన్ని సంవత్సరములు. అనుభవించి విడిచిపెట్టినారు.
యిప్పుడు నీవశం చేస్తున్నాము. నీవు బాధ్యుడవుగాని ప. .రస్తుడవు
గాదు. గదా అని చెప్పివేమైనా నజరుకబూలు. చాయమనగా
132 అప్పుడు బోడెమ్మనాకిరికి మునూర్లు 300. రూపాయలు నజ
రానా కబూలు అయ్యె అయిన పేష్కసు మామూలు ప్రకారం ౧000
రూపాయలు ప్రభయం నజరానా సహాగాను ౧300 రూపాయ
లకు పైస్సలాయిత్తి చేసుకొని కామలాపురం తాలూకు ఏయిడి
కాలవ మొదలయిన్ని గ్రామాలకు మునాసబు పేష్కసు కబూ
లు అయ్యె ఆ గ్రామాలు తమవశం చేసుకొని ౨౩ సంవత్సరం అనుభ
విస్తూ వుండగా లోగడ ఆ గ్రామాలవగైన వేములపాటిగారరా
మప్పనాయని తం(డ్రి) కొమారినాయడు కావలి తీసుకొనే మామూ
లు వుండి యీ బుచ్చిరెడ్డిగారి దొరతనం లోనున్నవారు మామూ
లు వేరతకు కావలి అయివేజు యిమ్మని తగాదా చేయగా మేము సంస్థా

నీకులము. అని పించుకొన్న పాత్రెగారులకు కావలియుచ్చేది. అలాఫల
ము. అనియయ్యనియ్యకపోయినందున వేములవారి హంగామా
గాళ్లమాదులయందు. బాలాంకవిగెను. గనుక నున్న మరుసంవత్సరం
పేషకస్తు, బూస్తికబూలు చేయుమన్నందు బాకనున్న గాళ్లమాదులు
బాలా బఖైదా వడినందున పయిడికాలవ వగయిరా గాళ్లమాదు
లు విడుదల చేసుకొని యథాప్రకారం బోడెమ్మనూరు మొట్లను
అనుభవిస్తూ వుండెను. హనుమద్గుండం వారికి మెసం సంస్థానీకు
లవద్ద వుండే మోటాడికాపు పెమ్మసాని రెడ్డికేశవవేది. లనేము
133 ఖైసరదారులచేతి వల్లన వృథలయు సంస్థానీకులకు అహోన్నిశం తేలకుండా
వుండెగనుక బతనాడు కేశవరెడ్డి కొంతమందిని కూర్చుకొని పెద
యమ్మనూరు. వద్దదిగీ బోడెమ్మనూరు పాలంలోని పశువులు
గాళ్లమం సవారీలు దాయింతుమని యోచన చేస్తూ వుండగా ఆవర్తమా
నం బోడెమ్మనూరు బుచ్చిరెడ్డిగారికి.. హనుమద్గుండం వారికి రాత్రి
రాత్రుఖబరు అంపించినందున తక్షణం కొంతమందిని కుమ్మక్కు...
ఇచ్చినందున బుచ్చిరెడ్డిగారు తమ తట్టు వుస్న శిబ్బందిని హను
మద్గుండం నుంచి కుమ్మకు వచ్చిన ప్రజను సహా కూడా తీసుకొని కేశ
వరెడ్డి మీదికి లడాయికి పోగా అతడున్న పావిమేరదగ్గెరనుయు
ద్ధప్రసన్నద్ధులై వచ్చినందున వుభయులకు కొంత దెబ్బల డొయియి అ
యినందున కేశవరెడ్డిగారి ప్రజ తోసిపోయెను. గనుక బుచ్చిరెడ్డి
గారు యథాప్రకారం గాళ్లమను చేరిరి. తరువాత కొన్ని దినములు

వుండిరి. యీ బుచ్చిరెడ్డిగారు నందన సం॥రం లాగాయితు తారణ
సం॥రం వరకు దొరతనం చేస్తూ వుండిరి. వీరి చుట్టాలు దుత్తలవారు శే
134 షారెడ్డిగారు - - - - - . . కొమార్తె పాపమ్మను బుచ్చిరెడ్డి
గారు పెండ్లాడి వుండిరి. వీరికి సంతానం కలిగిన తపిసీలు ——.

అడి సంతానం

౧ శేషకరగారు లచ్చమ్మగారు శేషారెడ్డి - వెంకటుపల్లి.
౧ — ౩ —

. . - - -

౩

యీ ప్రకారం కలిగి వుండిరి. యీ బుచ్చిరెడ్డిగారు కర్ణాటి
వారి బిడ్డను చన్నారెడ్డి . . ౧ నాగమ్మను పెండ్లాడి వుండెను. ఆయన
కు ఒక కొమారుడు కల్గి అంటదు. ఆరు సం॥రములు వుండి ఆ చిన్న
వాడు చనిపోయెను. మరి కొన్ని సంవత్సరాలుకు ఆ చిన్నభార్య చ
నిపోయెను. తరువాత పెద్దకొమార్తె అయిన శేషకరను కర్ణాటి
పుల్లారెడ్డిగారికి బుచ్చిపెండ్లి చేసెను. తదనంతరం తారణ సం॥
రము నందు యీను బుచ్చిరెడ్డిగారు చనిపోయిరి. పార్థివ సం॥రం
మొదలుకొని బుచ్చిరెడ్డిగారి పెద్దకొమారుడైన శేషారెడ్డిగారు
దొరతనం చేస్తూ వుండెను. కొంతకాలము చుట్టూ అగడు తాపించినాడు.
కొంతలాలాగడ వున్నభూవిలాసములు . . . డి. లయితే అగడు
135 లాభాల తాపించగా పుష్పనిష్ట పడెను. తరువాత యీ శేషా

రెడ్డిగారు హానుమద్గుండంలో వుండే కర్ణాటి వెంకటరెడ్డి కొమార్తైను
బుచ్చమ్మగారిని ఖరసంవత్సరం వతిష్ఠ వ ౧ వివాహం చేసుకొని తమ
ఊరిదబుట్టు లచ్చమ్మగారికి అనువయిన స్థలం దొరకతక కాలాతీతం
అయినందున లోగడయీయమ అకరుగార్లయిచ్చివుండిరి కదా
ఆయన కేయీయమను యిచ్చి పెండ్లి చేసిరి. మరికొన్ని దినములకు
బు చ్చిరెడ్డి నరసాపురానకు పోయివుండి అక్కడనే చనిపోయెను.
వెంకటపతిరెడ్డి యున్న స్థలములోనే చనిపోయెను. విజయసంవత్స
రములయినను బసాలజంగవారు శ్రీ జులాసం టూరునుంచి ఆదవాని
ఖాందోరయీ మార్గానవచ్చి గాలిమంలు ద్దాయించవలెనని యత్నం
చాయగా అప్పుడు వారికి కొంత అయివేజు నజరానా యిచ్చి సలు
వుకు పరచుకొన్నందున గాలిమంటు బాపు అయెను. యిట్లా వుండగా
హానుమద్గుండం వారికి అప్పుకు సంస్థానికులకు ఖైర్వు(వు) బలమయి.
వుండి హానుమద్గుండానకు పడమరముఖాన కోసుల దూరమున అచ్చు
లాపురం సరిహద్దువద్ద లడాయి అవుతూ వుండగా బోడెమ్మనాయుడు
136 నుంచి కొంత తుపాకులను హానుమద్గుండం వారికి కుమ్మకు అంపించగా అందు
లోగా పోచాపి దచన్నయ్య అనేవాడు మొనగాడుగా వుండి లడాయిలో
వృత్తమాయెను. గనుక ఆ చన్నయ్య పెండ్లానికి సెత్తురువటు... మా
న్యం ౭౮౧౧ చేసియిచ్చినందున వాని పెండ్లాము బుచ్చెమ్మ అనుభవిస్తూ
వున్నది.

మన్మథసంవత్సరంలోను కడపనవాబు అయిన అబ్దుల్

హాశీము ఖానుడు. గుత్తిలొ బహాదూరు హాయదిగి వుండగా అచ్చ
టికి కొంత ఫౌజులో పోతూవుండిరి ఆవేళకు మైసూరు వారున్ను
యితరగాల మస్తులున్ను అవాంతరములకు రయితులు మొదలయి
నవారు బాధెవ్వనూరు. చేరినందున బస్తీగా వుండెను. గనుకలొగడ
మైసూరువారియిలాకాదారుడు కేశవరెడ్డిని. నవాబుసాహేబులవా
రు. పట్టుకొని పోయివుండే పిమ్మట వారెక్కొంత మందిలో సరదా
రుజీగా చేసి ఖూండాపిలుచుకొని వచ్చివుండగా అప్పుడు కేశవరె
డ్డి పూర్వదారభ్యం హానుమద్దుండం బాధెవ్వమారు వారికి చేరి
వుండినందు చేత హాశీము ఖానుని వారిలో బాండీ చెప్పియిం బాధి
డెమ్మనూరి గాలమంలొ అజుబాజు రయితులు. జిందగానిలొ వచ్చి
వున్నారు. లుటాయిస్తే విశేషంగా రూకలు చికులులను అనిభాధించ
గా వారు అదేయత్నం చేసినందున శేషారెడ్డిగారున్ను తమ భార్య
137 సవరా హానుమద్దుండం చేరివుండిరి. యీలాగా ఫసలీ 21౹౹ సాదు
బాధెవ్వనూరి మీది వలందుగా కేశవరెడ్డికి ద్విపాలాలు. జమి
ధనతులొ లదాయికి వచ్చినందున గాలమంలో వున్న సిబ్బంది. వాడున్ను
లదాయికి గురుచేసిరి. యిట్లా వలాడు దినములు. - తూవుండ
గా నవాబు హాశీము ఖానునివారు. ఖాసాలో ఫజునాలు సవారీతొ
జు వచ్చి గాలమంచుట్టుకొని అందరిని. పట్టుకొని తయితలచేలవదండు
గలు తీసుకొని హానుమద్దుండం వారికి ద్వేషి అయినన నన్నపనేని చిన్న
య అనేవారెక్కొంత సిబ్బంది ని గాలమంలొ దాఖావుంచి పోయిరి.

గనుక గాలవుంటూ తయారైయిలు. యివరు వుండక పరారి అయిపోయిరి.
గనుక విళంబినామ సంవత్సరం వరకు పాతీము ఖానుని వారి యిలాకా
ఖాదారుచేత జాగా జాప్తువుండిరి. యింతకులోగా పాతీము ఖానుని వారు
